IRS PUBLICATIONS
e- mail : irspublications123@gmail.com
http://www.suryavastavam.in

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

సంపుటి :01 | సంచిక : 32
పేజీలు :8 +8 | వెల రూ. 6.50

గురువారం | 11-7-2024 | తిరుపతి

Published From, Nizambad, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupathi,Kadapa,Kurnool, Ananthapuram, KarimNagar, Nalgonda,Chennai,Mumbai,NewDelhi

## ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టు సుమోటో విచారణ

**సంయమనం పాటించాలని మీడియాకు సూచన**

**జడ్జిల పేర్లు, ఫోన్ నంబర్లు వెల్లడించవద్దని ఆదేశాలు**


2లో



## సీఎం చంద్రబాబుతో బిపీసీఎల్, విన్ ఫాస్ట్ కంపెనీ ప్రతినిధుల భేటీ

## రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చ

**సూర్య వాస్తవం** అమరావతి :- పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ అత్యుత్తమ గమ్య స్థానం అని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. సచివాలయంలో బిపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులతో బుధవారం సీఎం చంద్రబాబు సమా వేశం అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చిం చారు. రాష్ట్రంలో ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుపై బిపీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు రూ.60 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకా శం ఉంది. చంద్రబాబు తన డిల్లీ పర్యటన సంద ర్భంలో కేంద్ర పెద్దలతో బీపీసీఎల్ పెట్టుబడులపై చర్చించారు. వాటికి కొనసాగింపుగా నేడు బిపీసీఎల్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్



కాంప్లెక్స్ ఏర్పాటుకు 4-5 వేల ఎకరాలు అవసరం ఉంటుందని కంపెనీ ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు.

అనసరమైన భూములు కేటాయిస్తామని...90 రోజుల్లో ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన పూర్తి ప్రణాళికతో రావాలని కంపెనీ ప్రతినిధులను ముఖ్యమంత్రి కోరారు. అక్టోబర్

- మిగతా 2లో పేజిలో



## కేతిరెడ్డి ఓటమిపై కెటిఆర్ విమర్శలు

- మంత్రి సత్యకుమార్ ఘాటుగా ప్రతిస్పందన
- ధరణిలాగే ఇక్కడా మీ నేతం భూ కబ్జాలు అంటూ విమర్శలు

అమరావతి,జూలై10**సూర్య వాస్తవం**

ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి ఓడిపోవడంపై బాధను వ్యక్తం చేసిన బిఆర్ఎస్ కెటిఆర్ తీరుపై ఏపీ మంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు చేశారు. మీరు ధరలణిలో భూములు కాజేసినట్లే ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్ఇ గుడ్‌మార్నింగ్ పేరుతో భూములను కబ్జా చేశారని అన్నారు. అందుకే ప్రజలు అతడిని ఓడిస్తే కెటిఆర్‌కు ఏమొచ్చిందని అన్నారు. ఈ ఇద్దరి మద్య భూ అనుబంధం ఉందా అని ప్రశ్నించారు. అయితే ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ సెటైర్లు, ఆయనను మాజీ మంత్రి కేటీఆర్ బ్లాక్ చేయడం.. రెండు తెలుగు రాష్ట్ర జకీయాల్లో హాట్ టాపిక్‌గా నిలిచింది. ఏపీ ఎన్నికల్లో జగన్ ఓటమి, ధర్మవరంలో కేతిరెడ్డి ఓడిపోవడంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సత్యకుమార్ సెటైరికల్ కామెంట్స్ చేశారు. దీంతో ఆయన ఎక్స్ అకౌంట్‌ను కేటీఆర్ బ్లాక్ చేసేశారు. ఏపీలో వైఎస్సార్సీపీ ఓడిపోవడం తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందని.. అలాగే నిత్యం ప్రజల్లో ఉండే కేతిరెడ్డి ధర్మవరంలో ఎలా

- మిగతా 2లో పేజిలో

## నటుడు రాజ్‌తరుణ్‌పై నార్సింగ్‌లో కేసు

లావణ్య ఫిర్యాదుతో నమోదు



వివరాలు 2లో

## టీ విత్ డిప్యూటీ సీఎం కార్యక్రమం నిర్వహించిన పవన్..

అమరావతి:**సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో జూ పార్కులు అభివృద్ధి చేయాలని అటవీ శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు.ఇకపై పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 14వ గవర్నింగ్ బాడీ సమావేశంలో

- మిగతా 2లో పేజిలో



## టీడీపీ అరాచకాలను సమిష్టిగా ఎదుర్కొందాం

, కాకినాడ:**సూర్య వాస్తవం** ఏపీలో టీడీపీ నేతలు రెచ్చిపోతున్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు అధైర్యపడవద్దు, ధైర్యంగా ఉండాలన్నారు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.కాగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి కాకాణి పాల్గొన్నారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు అధైర్య పడొద్దు, ధైర్యంగా ఉండాలి. టీడీపీ నేతలు చేస్తున్న ఆరాచకాలను అందరం కలిసి ఎదుర్కొందాం. కార్యకర్తలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగానే ఉంటుంది అని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



## తెలంగాణ డిజిపిగా జితేందర్ నియామకం

**ప్రభుత్వం ఉత్తర్వులు..వెంటనే బాధ్యతలు స్వీకరణ- సిఎం రేవంత్‌తో మర్యాదపూర్వక భేటీ**

హైదరాబాద్,జూలై10 **సూర్య వాస్తవం**

తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు డీజీపీగా ఉన్న రవి గుప్తాను హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యా యి. బుధవారమే ఆయన బాధ్యతలు స్వీకరిం చారు. ప్రస్తుతం హోంశాఖ ముఖ్యకార్యదర్శిగా ఆయన ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ డీజీగా ఆదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. నూతన డీజీపీగా నియమితులైన జితేందర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.



పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో రైతు కుటుంబంలో జన్మించిన జితేందర్ 1992 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు ఎంపికయ్యారు. తొలుత నిర్మల్ ఏఎస్పీగా పనిచేసిన

- మిగతా 2లో పేజిలో

## పోలింగ్ కేంద్రానికి వెళ్లలేదు ఇవిఎంలు పగులగొట్టలేదు

**విచారణలో స్పష్టంచేసిన పిన్నెల్లి**

నెల్లూరు,జూలై10**సూర్య వాస్తవం**

పోలింగ్ రోజున పల్నాడు జిల్లా, రెంటచింతజీ మండలం, పాలువాయి గేటు పోలింగ్ కేంద్రానికి తాను వెళ్లలేదని, ఈవీఎం పగులగొట్టలేదని, అసలు నంబూరి శేషగిరిరావు ఎవరో తనకు తెలియదని, ఆరోజు తన వెంట గన్ మెన్ కూడా లేరని, పోలీసుల విచారణలో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా ఒడ్డితెలిపారు. నెల్లూరు జైల్లో మంగళవారం రెండో రోజు పిన్నెల్లి పోలీస్ కస్టడీ విచారణ కొనసాగింది. పల్నాడు జిల్లా,



మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డికి పోలీస్ కస్టడీ విచారణ కొనసాగుతోంది. నెల్లూరు జిల్లాలో పిన్నెల్లిని పల్నాడు జిల్లా పోలీసులు మొదటి రోజు విచారించారు.

## తెలంగాణ డిజిపిగా జితేందర్ నియామకం

(మొదటి పేజీ (తరువాయి)



అనంతరం బెల్లంపల్లి అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తించారు. అప్పట్లో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా ఉన్నారు. తర్వాత ఢిల్లీ సీబీఐలో.., 2004-06 వరకు గ్రేహౌండ్స్‌లో పనిచేశారు. అనంతరం డీఐజీగా పదోన్నతి పొంది విశాఖప ట్నం రేంజ్‌లో బాధ్యతలు నిర్వర్తిం చారు. అప్పాలో కొంతకాలం పనిచేసి తెలంగాణ ఉద్యమం సమయంలో వరంగల్ రేంజ్ డీఐజీగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ సీఐడీ, ఎంక్వయిరీ కమిషన్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో బాధ్యతలు నిర్వర్తించిన అనంతరం హైదరాబాద్ కమిషనరేట్‌లో ట్రాఫిక్ అదనపు కమిషనర్‌గా పనిచేశారు. తర్వాత తెలంగాణ శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీగా, జైళ్లశాఖ డీజీగా పనిచేశారు. ప్రస్తుతం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఆయన 2025 సెప్టెంబరులో పదవీవిరమణ చేయనున్నారు.

దీంతో తెలంగాణ డీజీపీగా 14 నెలలపాటు కొనసాగే అవకాశం ఆయనకు ఉంది. మరోవైపు ప్రస్తుత డీజీపీ రవి గుప్తాను హోంశాఖలో ప్రభుత్వ ప్రత్యేక చీఫ్ సెక్రటరీగా నియమిస్తున్నట్టు ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతం అందిస్తున్న స్కేలు ప్రకారమే ఆయనకు వేతనం అందించనున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా తెలంగాణ డీజీపీగా నియమితులైన సందర్భంగా సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని జితేందర్ కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసిన డీజీపీకి సీఎం రేవంత్ అభినందనలు తెలిపారు.

## నటుడు రాజ్‌తరుణ్‌పై నార్సింగ్‌లో కేసు

హైదరాబాద్,జూలై10:సినీ నటుడు రాజ్ తరుణ్ పై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. తనను ప్రేమించి మోసం చేశాడంటూ లావణ్య అనే యువతి ఫిర్యాదు మేరకు 420, 506, 493 సెక్షన్ల కింద రాజ్ తరుణ్‌పై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.రాజ్‌తరుణ్, తాను 2012 నుంచి రిలేషన్‌లో ఉన్నామని, ఇటీవల మరో సినీనటితో అతను సన్నిహితంగా ఉన్నట్టు తెలిసిందని లావణ్య ఫిర్యాదులో పేర్కొంది. 'తిరగబడర సామీ' సినిమా షూటింగ్ జరిగినప్పటి నుంచి ఈ రిలేషన్ కొనసాగిస్తున్నట్టు తేలిందని, ఇదే విషయమై అతన్ని నిలదీస్తే తనని దుర్భాషలాడాడని తెలిపింది.

తనను బెదిరించారని, సంబంధం లేని కేసులో ఇరికించడంతో తాను 43 రోజులు జైల్లో ఉండాల్సి వచ్చిందని పేర్కొంది. 'రాజ్‌తరుణ్‌తో నాకు పదేళ్ల క్రితమే వివాహమైంది. ఇద్దరం కలిసే జీవిస్తున్నాం. కొన్నాళ్ల క్రితం నాకు అబార్షన్ చేయించాడు. ఇద్దరం కలిసి విదేశాలకు కూడా వెళ్లాం' అని అందుకు సంబంధించి కొన్ని ఆధారాలను లావణ్య పోలీసులకు చూపించారు. దర్యాప్తు చేసిన పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేశారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ కీలక వ్యాఖ్యలు



విశాఖపట్నం: స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరణ మంత్రుల పరిధిలో ఉండే అంశం కాదని ఉక్కుశాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేబినెట్ చర్చించి తీసుకోవాల్సిన నిర్ణయమని తెలిపారు.సెయిల్‌లో విలీనం ప్రతిపాదనలు పరిశీలనలోఉన్నాయని వాటి మీద కొన్ని హద్దులు, అభ్యంతరాలు ఉన్నాయని వివరించారు. స్టీల్ ప్లాంట్‌లో పరిస్థితులు అవగాహన కోసమే కేంద్ర మంత్రి కుమార స్వామి పర్యటిస్తున్నారని చెప్పారు. సెయిల్,%చీవీణజ%,స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులు, బ్యాంకర్లతో కుమార స్వామి సమావేశం అవుతారని అన్నారు. స్టీల్ ప్లాంట్ సమస్యల పరిష్కారం కోసం ఉన్న మార్గాలను పరిశీలన చేస్తామన్నారు. ఈ పర్యటనలో అద్భుతాలు ఉండకపోవచ్చని శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.

## మల్లారెడ్డి కాలేజ్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం




మేడ్చల్ జిల్లా : మైసమ్మ గూడలో దారుణం జరిగింది. ఓ ప్రైవేట్ హాస్టల్ బిల్డింగ్ మీద నుంచి దూకి మల్లారెడ్డి అగ్రికల్చరల్ యూనివర్శిటీ విద్యార్థి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు.

మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో 3వ సంవత్సరం చదివే హరినాథ్ అనే విద్యార్థి పురుగుల మందు తాగి, ఆ పై వసతి గృహం 3వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు.

హాస్టల్ బిల్డింగ్ మీదినుంచి దూకూతుండగా విద్యుత్ వైర్లు తగిలి తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న విద్యార్థి చికిత్స పొందుతున్నాడు. పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు
. విద్యార్థి తల్లిదండ్రులకు పోలీసులు సమాచారం అందించారు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టు సుమోటో విచారణ

హైదరాబాద్,జూలై10:ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంయమనం పాటించాలని తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం పలు కీలక సూచనలు చేసింది. వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసర రాద్ధాంతం చేయొద్దని, జడ్జిలు, వారి కుటుంబ సభ్యుల పేర్లు బహిర్గతం చేయొద్దని స్పష్టం చేసింది. ఫోన్ నంబర్లు, ఫొటోలు బహిర్గతం చేయొద్దని సూచించింది. అలాగే తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 23కి వాయిదా వేసింది.

రాజకీయ నేతలతో పాటు జడ్జిల ఫోన్లు ట్యాప్ చేశారని పత్రికల్లో కథనాలు రావడంతో ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు సుమోటోగా స్వీకరించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం కౌంటరు దాఖలు చేసింది. కేసు విచారణ జరుగుతోందని, నిందితులను అరెస్టు చేసినట్టు కౌంటర్‌లో పేర్కొంది. పలువురు పోలీసు అధికారుల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్టు తెలిపింది. ఈ వ్యవహారంపై బుధవారం మరోసారి హైకోర్టు విచారణ చేపట్టింది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా కూడా సంయమనం పాటించాలని, ట్యాపింగ్‌కు గురైన జడ్జిల వివరాలను వెల్లడి చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ పలు రాజకీయ నాయకులు, హైకోర్టు జడ్జీల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్లు పత్రికల్లో వచ్చిన కథనాలు వచ్చాయి. వాటిని సుమోటోగా స్వీకరించిన హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. మరోవైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుల్ని విచారించిన అధికారులు కీలక విషయాలను రాబట్టారు. అందులో హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాప్ చేశామని నింధితులు విచారణలో ఒప్పుకున్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు గురైన జడ్జీల పేర్లు ఎక్కడ వాడొద్దు. వారి ఫోన్ నెంబర్లు, కుటుంబ సభ్యుల పేర్లు, ఫోటోలు బహిర్గతం చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. వాళ్ల వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసరంగా రాద్దాంతం చేయొద్దు అని మీడియా సంస్థలను హైకోర్టు ఆదేశించింది. అనంతరం.. ఈ కేసు విచారణను తెలంగాణ హైకోర్టు జూలై 23కి వాయిదా వేసింది.

# సీఎం చంద్రబాబుతో బిపీసీఎల్, విన్ ఫాస్ట్ కంపెనీ ప్రతినిధుల భేటీ

(మొదటి పేజీ (తరువాయి)

నాటికి ఫీజిబిలిటీ రిపోర్ట్ తో వస్తామని బిపీసీఎల్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం విన్ ఫాస్ట్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. విన్ ఫాస్ట్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో వియత్నాంలో పెరున్న సంస్థ. ఈ సంస్థ సీఈవో పామ్ సాన్ చౌ తో పాటు సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. ఈవీ, బ్యాటరీ తయారీ ప్లాంట్ ను ఏపీలో నెలకొల్పాలని చంద్రబాబు వారిని కోరారు.



ప్లాంట్ కు అవసరమైన భూమి, ఇతర మౌళిక సదుపాయాల కల్పనకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున



అన్ని విధాలా సహకరిస్తామని...పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా కోరారు. అంతకు ముందు బిపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి విందు ఇచ్చారు.

## కేతిరెడ్డి ఓటమిపై కెటిఆర్ విమర్శలు

ఓటమి చెందారనేది అర్ధంకావడం లేదంటూ కేటీఆర్ మీడియాకు తెలిపారు. దీనిపై ఏపీ మంత్రి సత్యకుమార్ స్పందిస్తూ.. తనదైన శైలిలో కేటీఆర్‌పై మాటల దాడికి దిగారు. దీంతో ఏపీ మంత్రి వ్యాఖ్యలను తట్టుకోలేక మాజీ మంత్రి కేటీఆర్ ఏకంగా ఆయన ట్విట్టర్ అకౌంట్‌ను బ్లాక్ చేసేశారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే ఓటమి పై తెలంగాణా మాజీ మంత్రి కేటీఆర్ చిలక పలుకులు పలుకుతున్నారు.. ధరణి పేరుతో తెలంగాణలో మీరు నడిపిన భూమాఫియా లాగానే ధర్మవరంలో గుడ్ మార్నింగ్ పేరుతో మీ భూభకాసుర మిత్రుడు ప్రభుత్వ, అసైన్డ్, ప్రైవేటు, ప్రజలు ఆస్తులను ఆక్రమించాడు. చివరికి చెరువులు కొండలను కూడా కబళించాడు. ఫాంహౌస్‌కు పరిమితమైన మీరు ఎక్స్‌లో అడిగినా ధర్మవరం ప్రజలు సమా ధానం చెబుతారు. మీ అవినీతిని ప్రశ్నిస్తూ నిర్మాణాత్మక విమర్శ చేసినందుకు ట్విట్టర్‌లో నాలుగు సంవత్సరాల క్రితం నన్ను బ్లాక్ చేశారు. ఈ అవినీతి, అహంకారం, అసమర్థతే మిమ్మల్ని మీ ప్రియ మిత్రులు జగన్ కేతిరెడ్డిలను ఓడించాయి.

ఒకే జాతి పక్షులు ఒకరికొకరు 'సర్టిఫికేట్' లు ఇచ్చుకుంటూ ఓదార్చుకోండి' అంటూ ఏపీ మంత్రి సత్యకుమార్ ట్వీట్ చేశారు.

## టీ విత్ డిప్యూటీ సీఎం కార్యక్రమం నిర్వహించిన పవన్..

డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేట్ సంస్థలను ఆకర్షించేందుకు "టీ విత్ డిప్యూటీ సీఎం" కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. జంతు ప్రదర్శనశాలల అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థలను సైతం భాగస్వామ్యం చేసేందుకు ఉప ముఖ్యమంత్రి చర్చలు జరిపారు.ఈ సందర్భంగా అరుదైన జంతువుల దిగుమతి, ప్రదర్శనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కొత్త జూ పార్కుల ఏర్పాటుకు నివేదికలు రూపొందించాలని అటవీ శాఖ అధికాం ులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశి ం చారు. విశాఖపట్నం, తిరుపతి జంతు ప్రదర్శన శాలలకు ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించేలా కార్యా చరణ రూపొందించాలని, రాష్ట్రంలో నూతన జంతు ప్రదర్శనశాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జూపార్కులకు ఎక్కువ మంది వచ్చేలా వన్యప్రాణుల సందర్శనతో చక్కటి అనుభూతి(వైల్డ్ లైఫ్ ఎక్స్‌పీరియన్స్) కలిగేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.అనంతరం కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశం నిర్వహించారు.

## బీఆర్ఎస్ నేతలు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు



హైదరాబాద్: బీఆర్ఎస్ నేతలు విద్యార్థులను రెచ్చగొడుతున్నారని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం అన్నారు. బీఆర్ఎస్ నేతలు గాదరి కిశోర్, బాల్క సుమన్ పరుశ పదజాలంతో కాంగ్రెస్ ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఒక్కనాడు కూడా జాబ్ క్యాలెండర్‌ను ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. తాము బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తమపై కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. గత పదేళ్లలో ఒక్కసారి కూడా డీఎస్సీ నోటిఫికేషన్ ఎందుకు వేయలేదని నిలదీశారు. ఈరోజు(బుధవారం) గాంధీభవన్‌లో మీడియాతో ప్రీతం మాట్లాడుతూ.. ఇపుడు తాము నోటిఫికేషన్ వేస్తే బీఆర్ఎస్ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి మీద పరుషంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మాజీ సీఎం కేసీఆర్ సిగ్గు లేకుండా దళితులను ముందు పెట్టి మాట్లాడిస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన ఎంగిలి మెతుకుల కోసం కొందరు మాట్లాడుతున్నారని విమర్శించారు. నిరుద్యోగుల గురించి మాట్లాడటానికి బీఆర్ఎస్‌కి నైతిక అర్హత లేదని చెప్పారు.రేవంత్ వచ్చాక నిరుద్యోగులకు స్వేచ్ఛ వచ్చిందన్నారు.

## మల్లారెడ్డికి మరో భారీ షాక్..

### 15 మంది జంప్..!



హైదరాబాద్, జులై 10: మాజీ మంత్రి మల్లారెడ్డికి మరో భారీ షాక్ తగిలింది. ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీఆర్ఎస్‌ను వీడారు 15 మంది కార్పొరేటర్లు.

దీంతో ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ బలం మరింత పెరిగింది. త్వరలోనే ఫిర్జాదిగూడ కార్పొరేషన్ హస్తగతం కానుంది. అయితే, ఈ 15 మంది కార్పొరేటర్లతో డిప్యూటీ మేయర్ శివకుమార్ ఆధ్వర్యంలో గోవాలో క్యాంప్ రాజకీయం నడుపుతున్నారు. మొన్న జవహర్ నగర్, నిన్న బోడుప్పల్ కాంగ్రెస్ కైవసం అయ్యాయి. అదే బాటలో ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కూడా హస్తగతం కానుంది.మరోవైపు పార్టీ మారుతున్న కార్పొరేటర్లను మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి నిలువరించలేకపోయారు. వారిని అడ్డుకోలేక చేతులెత్తేశారు. ఈ వ్యవహారంలోనే మంగళవారం నాడు జరిగిన ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ మీటింగ్‌లో రసాభాస చోటు చేసుకుంది. తమ పార్టీకి చెందిన కార్పొరేటర్లను కిడ్నాప్ చేశారని.. బలవంతంగా, బెదిరింపులకు పాల్పడి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారంటూ బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.ఇదిలాఉండగా.. ఎమ్మెల్యేలే పార్టీలు మారుతున్న వేళ కార్పొరేటర్లు సైతం తామెంత అనుకుంటూ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఇక్కడ మరో ప్రచారం కూడా జరుగుతోంది. గత కొంత కాలంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతారనే ప్రచారం జరిగింది. ఇటీవలి కాలంలో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. ఇలాంటి తరుణంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 15 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మల్లారెడ్డే వెనుక ఉండి ఇదంతా నడిపిస్తున్నారా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

## కష్టే ఫలి అన్నదే ఆదర్శ సూత్రం !

తిరుమల,జూలై10: సోమరితనం మనిషిని మరింత నాశనం చేస్తుంది.ఎదుటి వారిని చూసి ఏడవడం కాదు. ఆ విధంగా పైకి ఎదగడానికి కష్టపడి పని చేయాలి. అటువంటి ఆలోచన మనసులో బలంగా ఉండాలి..మంచి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. అంతే తప్ప కష్టపడడానికి సిగ్గు పడితేజీవితం నాశనం అవుతుంది.సోమరితనంమనిషిని మరింత చెడ్డ వ్యక్తిగా మారుస్తుంది... జీవితంలొ గొప్ప వ్యక్తి గా ఎదగడానికి కృషి చేయాలి. అలాగే సంతోషంగా ఉండేవాడిలో కక్షలు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి. భూటాన్ రాజ్యం ధనిక దేశం కాదు. కానీ, అక్కడి ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారట. చాలావరకు వారంతా వజ్రయాన బౌద్ధులు. తొలి శతాబ్దంలో భారతదేశం నుంచి భూటాన్ వెళ్ళిన బౌద్ధ సన్యాసి పద్మసంభవుడు వారికి గురువు. ఆనందంగా జీవించడంలో దైవత్వం ఇమిడి ఉందని ఆయన చెప్పిన సూత్రాన్ని అక్కడి ప్రజలు ఇప్పటికీ నమ్ముతారు. అలాంటి జీవన విధానాలనే పాటిస్తారు. ఆనంద స్థితిని అందుకోవడం కష్టతరం కాదని బుద్ధుడి తొలి శిష్యుల్లో ఒకడైన ఆనందుడు రాసిన దమ్మమార్గం చెబుతోంది. ఆనందం అంతరాంతరాళాల్లోంచి ఉబికి వచ్చేది. అనుభవానికి మరే ఇతర లౌకిక ఊరటకు సంబంధం లేదు. అదొక మధురానుభూతి.

## 2లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

– కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈటెల ప్రశ్న

హైదరాబాద్,జూలై 10 రెండు లక్షల ఉద్యోగాలు ప్రకటిస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే వాటి ఊసే ఎత్తడం లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ ఏమ్యిందని, మెగా డిఎస్సీ ఎక్కడ పోయిందని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ గద్దనెక్కిందని అన్నారు. మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్‌లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ అసెంబ్లీ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ... కాంగ్రెస్ సర్కారుపై అవిశ్వాసం ప్రకటించిన నిరుద్యోగ యువత యుద్ధం చేస్తున్నారని విమర్శించారు. పీర్జాదిగూడలో 1985లో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చడం సరికాదన్నారు. ఉప్పల్‌లో 35 ఏళ్ల క్రితం పేదలు నిర్మించుకున్న ఇళ్లను వక్ఫ్ భూములు అంటూ ప్రభుత్వ స్థలాలుగా చెప్పడంపై మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌వీఎస్ఎస్  ప్రభాకర్, భేతి సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వశం కానున్న పీర్జాదిగూడ

బిఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన మరో 15 మంది కార్పోరేటర్లు

హైదరాబాద్,జూలై 10 మాజీ మంత్రి మల్లారెడ్డికి మరో భారీ షాక్ తగిలింది. ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో 15 మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడారు. దీంతో ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ బలం మరింత పెరిగింది. త్వరలోనే ఫిర్జాదిగూడ కార్పొరేషన్ హస్తగతం కానుంది. అయితే, ఈ 15 మంది కార్పొరేటర్లతో డిప్యూటీ మేయర్ శివకుమార్ ఆధ్వర్యంలో గోవాలో క్యాంప్ రాజకీయం నడుపుతున్నారు. మొన్న జవహర్ నగర్, నిన్న బోడుప్పల్ కాంగ్రెస్ కైవసం అయ్యాయి. అదే బాటలో ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కూడా హస్తగతం కానుంది. మరోవైపు పార్టీ మారుతున్న కార్పొరేటర్లను మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి నిలువరించలేకపోయారు.గత కొంత కాలంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతారనే ప్రచారం జరిగింది. ఇటీవలి కాలంలో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. ఈ తరుణంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 15 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మల్లారెడ్డే వెనుక ఉండి ఇదంతా నడిపిస్తున్నారా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

## ఉత్తరాఖండ్ ఎమ్మెల్యే శైలారాణి మృతి

నైనినాటల్,జూలై 10 ఉత్తరాఖండ్ జిల్లాలో బీజేపీకి చెందిన ఓ ఎమ్మెల్యే మరణించారు.ప్రముఖ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్ ఎమ్మెల్యే శైలా రాణి రావత్ డెహ్రాడూన్లోని మ్యాక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం ఆమె వయసు 68 ఏళ్లు. వెన్నెముక గాయం కారణంగా ఇటీవలే ఆసుపత్రిలో చేరిన ఆమెకు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. అయితే ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం రాత్రి ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శైలారాణి రావత్.. 2012లో కాంగ్రెస్ టికెట్‌పై తొలిసారిగా కేదార్‌నాథ్ స్థానం నుంచి ఉత్తరాఖండ్ అసెంబ్లీకి ఎన్నికయ్యారు. అయితే, 2016లో ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి హరీష్ రావత్‌పై 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేశారు. వారిలో ఆమె కూడా ఉన్నారు. ఆ తర్వాత 2017లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. 2022లో బీజేపీ టికెట్‌పై పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## మైనర్ బాలిక రేప్..హత్య

నంద్యాల,జూలై 10 నంద్యాల జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం చేసి, హత్య చేశారు.ఇలా ముచ్చుమర్రిలో బాలిక అదృశ్యంపై మిస్టరీ వీడింది. ఈ ఘటనలో ముగ్గురు మైనర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలికపై అత్యాచారం చేసి ఎత్తిపోతల కాలవలో పడేసినట్లు పోలీసులు తెలిపారు. అనుమానితులు ముగ్గురు 15 ఏళ్ల లోపువారేనని తెలిపారు.  ఆదివారం తన స్నేహితులతో కలిసి పాత ముచ్చుముర్రి లోని పార్కులో ఆడుకోడానికి వెళ్లిన బాలిక అదృశ్యం అయింది. దీంతో సాయంత్రం అయినా తన బిడ్డ ఇంటికి రాకపోవడంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి.. బాలిక ఆచూకీని త్వరగా గుర్తించాలని పోలీసులను ఆదేశించారు.

# యుద్ధం ఆపండి .. పుతిన్‌కు మోదీ సూచన

### బాంబుల మోత మధ్య శాంతి చర్చలు ఫలించవ్-   చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలె

### రష్యా అధ్యక్షుడు పుతిన్?కుభారత ప్రధాని మోదీ పిలుపు

మాస్కో: బాంబుల మోత, బుల్లెట్ల వర్షం మధ్య శాంతి చర్చలు సఫలం కాలేవని రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ కు ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.యుద్ధరంగంలో ఏ సమస్యకూ పరిష్కారం దొరకదన్నారు. ఉక్రెయిన్ తో యుద్ధానికి ముగింపు పలకాలని, ఆ దేశంతో ఉన్న సమస్యను చర్చల ద్వారా దౌత్యపరంగానే పరిష్కరించుకోవాలని సూచించారు. భారత్-రష్యా 22వ వార్షిక సదస్సులో భాగంగా మంగళవారం మాస్కోలో పుతిన్ తో మోదీ భేటీ అయ్యారు. భారత్ శాంతి వైపే నిలబడుతుందని ప్రపంచానికి చాటి చెప్పారు.



కొత్త తరం వారి మెరుగైన భవిష్యత్తు కోసం శాంతి అత్యంత అవసరమన్నారు. ఉక్రెయిన్ తో యుద్ధానికి ముగింపు పలికే విషయంలో ఎలాంటి సహకారం అందించేందుకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. "ప్రజల ప్రాణాలు పోతుంటే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరికీ బాధ కలుగుతుంది. అందులోనూ అమాయక పిల్లలు చనిపోతుంటే గుండె ముక్కలైపోతుంది' అని ప్రధాని చెప్పారు. సోమవారం ఉక్రెయిన్ లోని ఓ హాస్పిటల్ పై రష్యా జరిపిన మిసైల్ దాడుల్లో అనేక మంది పిల్లలు చనిపోయిన అశంపై మోదీ ఈ మేరకు పరోక్షంగా ఆందోళన వ్యక్తం చేశారు.శాంతి, సుస్థిరత అంశాలపై గ్లోబల్ సౌత్ ఆకాంక్షలను కూడా పుతిన్ కు తెలియజేశానన్నారు. "ప్రపంచం ఆహారం, ఇంధనం, ఎరువుల కొరతను ఎదుర్కొంటున్నప్పుడు మన రైతులకు మాత్రం ఎలాంటి సమస్య రాకుండా చూసుకోవాలి. ఇందులో రష్యా ఎంతో కీలక పాత్ర పోషించింది' అని కొనియాడారు. భారత రైతుల సంక్షేమం కోసం రష్యాతో సహకారాన్ని మరింత పెంపొందించుకుంటామని చెప్పారు. అలాగే ఇండియా 40 ఏండ్లుగా టెర్రరిజం అనే సవాల్?ను ఎదుర్కొంటోందని, తాను అన్ని రకాల టెర్రరిజాన్ని ఖండిస్తున్నానని ప్రకటించారు.

గత ఐదేండ్లలో ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొన్నదని, మొదట కరోనా.. ఆ తర్వాత అనేక రకాల సంఘర్షణలు వచ్చాయన్నారు. కాగా, రష్యన్ మిలిటరీలో సపోర్ట్ స్టాఫ్?గా పనిచేస్తున్న ఇండియన్లు అందరినీ విధుల నుంచి రిలీజ్ చేసేందుకు ఆ దేశం అంగీకరించింది. సోమవారం డిన్నర్ సందర్భంగా మోదీ చేసిన విజ్ఞప్తికి పుతిన్ ఆమోదం తెలిపారని విదేశాంగ శాఖ వెల్లడించింది. కాగా, భారత్?లో మరో ఆరు హై పవర్ న్యూక్లియర్ పవర్? ప్లాంట్? యూనిట్లను నిర్మించేందుకు చర్చలు జరుపుతున్నట్లు రష్యా స్టేట్? అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ సీఈవో అలెక్సీ లిఖచేవ్ ?పేర్కొన్నారు.

**మోదీకి థ్యాంక్స్: పుతిన్**

ఉక్రెయిన్ సమస్య పరిష్కారంలో సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ధన్యవాదాలు తెలిపారు. మోదీతో జరిగిన సమిట్ లో ఆయన మాట్లాడుతూ.. "అతి ముఖ్యమైన అంశాలపై ప్రధానంగా ఉక్రెయిన్ సంక్షోభానికి పరిష్కార మార్గాలపై సహకరిస్తామని మీరు చెప్పినందుకు, శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించినందుకు ధన్యవాదాలు' అని తెలిపారు. దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య మంచి స్నేహబంధం ఉందన్నారు. ఎస్ సీవో, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై ఇకపైనా కలిసి పనిచేస్తామన్నారు. వచ్చే అక్టోబర్ లో రష్యాలోని కజాన్ సిటీలో జరిగే బ్రిక్స్ సమిట్ కు రావాలని మోదీని ఆహ్వానించారు.

**మోదీకి రష్యా అత్యున్నత పురస్కారం**

ప్రధాని మోదీని రష్యా అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ్యా ద అపోజిల్ ద ఫర్ట్స్ కాల్డ్'తో గౌరవించింది.

మోదీకి ఈ పురస్కారాన్ని 2019లోనే ప్రకటించగా.. తాజాగా మంగళవారం రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్?లో జరిగిన కార్యక్రమంలో అధికారికంగా అవార్డును ప్రదానం చేశారు. రష్యా, ఇండియా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచడంలో విశేష కృషి చేసినందుకు గాను మోదీకి ఈ అవార్డును ప్రకటించారు.

# అప్పుడే పుట్టిన ట్విన్స్‌ను చంపి.. పాతిపెట్టిన తండ్రి

న్యూఢిల్లీ: అప్పుడే పుట్టిన కూతుళ్లను గుండెల మీద కుంపటిలా భావించిన ఓ తండ్రి దారుణానికి ఒడిగాట్టాడు. అమ్మ పొత్తిళ్లలో ఉండాల్సిన కవలల్ని అత్యంత దారుణంగా హత్య చేశాడు.ఆపై ఆ మృతదేహాల్ని పాతిపెట్టి పరారయ్యాడు.ఢిల్లీకి చెందిన నీరజ్ సోలంకి,పూజా సోలంకి భార్యభర్తలు. గర్భవతిగా ఉన్న పూజా సోలంకి మే 30న హర్యానాలోని రోహ్‌తక్‌లోని ఓ ఆసుపత్రిలో కవల పిల్లలకు జన్మనిచ్చింది. దీంతో కొడుకే కావాలని కోరుకునే నీరజ్.. ఆడపిల్లలు పుట్టడంతో కలత చెందాడు.మే 3న కవలల్ని హత్య చేశాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. అయితే తన బావ నీరజ్ పసికందుల్ని హత్య చేశాడంటూ బావమరిది ఢిల్లీ సుల్తాన్‌పురి పీఎస్ పోలీసులకు సమాచారం అందించాడు.బావమరిది ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు



చర్యలు చేపట్టారు. ఈ గాలింపు చర్యల్లో నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.

**పట్టించిన కాల్ డేటా**

ఢిల్లీ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ నీరజ్ సోలంకి ఫోన్ కాల్ డేటాపై క్రైం బ్రాంచ్ పోలీసులు దృష్టిసారించారు. ఫోన్ కాల్ డేటా ఆధారంగా తన మొబైల్ హ్యాండ్‌సెట్, సిమ్‌లు, ప్రదేశాలను తరచుగా మారుస్తున్నట్లు గమనించారు

. ఢిల్లీ, హర్యానాలోని వివిధ ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టిన తర్వాత నిందదితుణ్ని రోహ్‌తక్‌లోని సంప్లాలో అరెస్ట్ చేశారు. విచారణలో హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# శంభు సరిహద్దును తెరవండి..

### హర్యానాకు హైకోర్టు ఆదేశాలు

చండీగఢ్: శంభు సరిహద్దును వారం రోజుల్లోగా తెరవాలని పంజాబ్, హర్యానా రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు బుధవారం హర్యానా ప్రభుత్వాన్ని ఆదేశించింది. పంజాబ్-హర్యానాలను కలిపే ఈ శంభు సరిహద్దు వద్ద ఫిబ్రవరి 13న రైతులు భారీగా నిరసనలను ప్రారంభించడంతో హర్యానా ప్రభుత్వం దీనిని మూసివేసింది.గత అయిదు నెలలుగా ఈ సహరిహద్దు మూసే ఉంది. అదే విధంగా రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని రైతు సంఘాలను హైకోర్టు కోరింది.శంభు సరిహద్దు వెంబడి పబ్లిక్ ప్రజల రాకపోకలు, వాహనాలను అనుమతించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జూలై 6న పంజాబ్-హర్యానా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు అయ్యింది. దీనిపై నేడు విచారణ చేపట్టిన హైకోర్టు వారం రోజుల్లో శంభు సరిహద్దును తెరవాలని హర్యానా ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఇది రాజధాని న్యూఢిల్లీని పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్‌లను కలుపుతున్నందున మూసివేయడం వల్ల సామాన్య ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.జూలై 3న నిరసన వ్యక్తం చేస్తున్న రైతులను ఒప్పించాలని హర్యానా రవాణా మంత్రి అసీమ్ గోయెల్ కేంద్ర వ్యవసా య శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరారు. అసీమ్ గోయెల్ మాట్లాడుతూ.., "రైతులు అంబాలా జిల్లా సరిహద్దులో ఉన్న శంభు గ్రామం దగ్గర అయిదున్నర నెలల క్రితం ఆందోళనను ప్రారంభించిన తర్వాత జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. రైతుల ఆందోళన ప్రారంభమైనప్పటి నుంచి ఈ సరిహద్దు మూసివేశారు. ఇది సాధారణ ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిం చింది.ముఖ్యంగా అంబాలాలోని వ్యాపార వేత్తలు తమ వ్యాపారం నిర్వహించడంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆందోళన చేస్తున్న రైతులతో చర్చలు జరిపి శంభు సరిహద్దు గుండా రహదారిని తెరవడానికి వారిని శాంతింపజేయాలి. ఇది సమీపంలో నివసించే ప్రజలకు ఉపశమనం కలిగిస్తుంది, అలాగే ఇది



వ్యాపారవేత్తలు తమ పనిని నిర్వహించడానికి సులభతరం చేస్తుంది" అని పేర్కొన్నారు

అయితే రైతులు రహదారిని దిగ్బంధించలేదని, ఫిబ్రవరిలో బారికేడ్లు వేసి తమ ఢిల్లీ చలో మార్చ్‌ను ప్రభుత్వమే ఆపిందని కిసాన్ మజ్దూర్ మోర్చా నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ తెలిపారు. తమ డిమాండ్లను ఆమోదించాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు రైతులు ఢిల్లీ చలో మార్చ్ ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

ఫిబ్రవరి 13 నుంచి తమ పాదయాత్రను భద్రతా దళాలు అడ్డుకోవడంతో రైతులు పంజాబ్, హర్యానా మధ్య శంభు, ఖనౌరీ సరిహద్దు పాయింట్ల వద్ద నిరసనలు చేస్తున్నారని చెప్పారు.

## ప్రతి విద్యార్థి లోను నైపుణ్యాన్ని పెంపొందించాలి



**లక్కిరెడ్డిపల్లె సూర్య వాస్తవం:** ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి లోను నైపుణ్యాన్ని పెంపొందించాలని మండల విద్యాశాఖ అధికారులు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్య లు పేర్కొన్నారు. బుధవారం అనంతపురం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను వారు పరిశీలించారు. ఈ పాఠశాలలో సింగల్ టీచర్ గా పనిచేస్తున్న శోభారాణి ఉపాధ్యాయురాలు పాఠశాల వేల సమయం పాటిస్తూ అన్ని తరగతులలో 30 మంది విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు పాఠాలు చెబుతూ విద్యార్థుల తల్లిదండ్రుల మన్నాళ్లు పొందుతున్న శోభారాణి ఉపాధ్యాయురాలిని ఎంఈఓ లు సన్మానించారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులలోని నైపుణ్యాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ రామాంజనేయులు అకౌంటెంట్ ఫక్రుద్దీన్ సిఆర్పి చంద్రకళ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భాకరాపేట జెడ్పీ హైస్కూల్ తనిఖీ చేసిన డీఈఓ



**సిద్దవటం సూర్య వాస్తవం:** మండలంలోని భాకరాపేట గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశామని డీఈఓ అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయుల హాజరు రికార్డును, మధ్యాహ్న భోజనంను, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. చిక్కిలు ఇస్తున్నారా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ పాఠశాలలోని 9వ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించామన్నారు. విద్యార్థుల్లో 6 మంది విద్యార్థులకు చదవడం రావడంలేదని, మరోసారి తనిఖీ చేసినప్పుడు విద్యార్థులకు చదవడం రావాలన్నారు. లేదంటే చర్యలు తీసుకుంటామని ఉపాధ్యాయున్ని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కూడా పాఠశాలలను తనిఖీ చేస్తున్నరని. విద్యార్థుల పఠణా శక్తిని పరిశీలిస్తున్నారన్నారు. ఈరోజు పాఠశాలలకు ఎంత మంది విద్యార్థులు హాజరైయ్యారని ప్రధానోపాధ్యాయురాలును అడగగా 196 మంది హాజరైయ్యారని చెప్పారు. అందరూ ఇక్కడే భోజనం చేస్తున్నారా? అని ప్రధానోపాధ్యా యురాలు డీఈఓకు తెలియజేశారు. మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించి తిన్నామని, భోజనం నాణ్యతగా, రుచికరంగా ఉందని సంతృప్తిని వ్యక్త చేశారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో మెలగాలని ప్రధానోపాధ్యాయురాలుకు, ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చామని డీఈఓ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 అరుణ, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీకేశమ్మ, ఫిజికల్ డైరెక్టర్ కల్లోజి రామచంద్ర, ఉపాధ్యాయుడు మేకల శివనాగార్జున, మరికొందరు ఉపాధ్యాయులు, సిఆర్ హిమవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనర్ బాలురు రూపంలో..నరరూప రాక్షసులు

**- 8 ఏళ్ల చిన్న పాపపై హత్యాచారం**

**- విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు హత్య**



**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి ( సూర్య వాస్తవం)** :నంద్యాల జిల్లాలో బాలిక (8) అదృశ్యం ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లాల గ్రామానికి చెందిన బాలిక మూడు రోజుల క్రితం అదృశ్యమైంది.ఆమె తండ్రి నందికొట్కూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు విచారణ ప్రారంభించారు. జాగిలాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ముగ్గురు మైనర్ బాలురను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆదివారం సాయంత్రం ముచ్చుమర్రి పార్కు వద్ద బాలిక ఆడుకుంటుండగా సమీపంలోని ఎత్తిపోతల పథకం వద్దకు తీసుకెళ్లామని.. అనంతరం అత్యాచారం చేసినట్లు నిందితులు అంగీకరించారు. ఈ విషయం బయటపడుతుందనే భయంతో బాలికను కాల్వలోకి తోసేశామని తెలిపారు. బాలిక ఆచూకీ కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ విమర్శించారు. బుధవారము ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సిఐటి యు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులంతా కనీస వేతనాల కొరకు ఉద్యోగ భద్రత కొరకు రోడ్లెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి బీజేపీ ప్రభుత్వం కల్పించిందని అన్నారు కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక చట్టాలన్నీ గతంలో రద్దు చేసిందని, సుప్రీంకోర్టు ఆర్డర్ అనుగుణంగా వేతనాలు అమలు చేయడం లేదు ఈరోజు ధరలకు అనుగుణంగా వేతనాలు 26 వేల రూపాయలు ఇస్తే గాని ఆ కుటుంబాలు బతకలేవని అన్నారు ఇటువంటి దానిపై కేంద్ర ప్రభుత్వము పట్టించుకోవడం లేదు రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష వైసిపి అధికార టిడిపి ఇద్దరు బిజెపికి అనుకూలంగా పనిచేస్తున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలన్నీ హరిస్తా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం వాటిపై నిలవరించాల్సిన బాధ్యత ఉన్నదని అన్నారు. కావున ఇప్పటికైనా సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారము కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రతి కార్మికునికి అమలు చేయాలని అన్నారు ఈ ఆందోళనలో సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్ అధ్యక్షుడు చంటి కోశాధికారి రాఘవ ఆటో యూనియన్ కార్యదర్శి శేఖర్ ఎలక్ట్రికల్ యూనియన్ కార్యదర్శి బాలసుబ్బయ్య ప్రమీలమ్మ నీతమ్మ రమాదేవి మెడికల్ రేప్స్ యూనియన్ నాయకులు జెకె సునీల్ రెడ్డి హెచ్ రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.




# డయేరియా ప్రబలకుండా పటిష్టంగా నివారణ చర్యలు తీసుకోవాలి

**-ప్రతి ఇంటికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందాలి**

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**అన్నమయ్య సూర్య వాస్తవం:** జిల్లాలో ఎట్టి పరిస్థితులలో డయేరియా ప్రబలకుండా పటిష్టంగా నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటి కలెక్టరేట్ నందలి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి డయేరియా నివారణ చర్యలు, జింక్ మాత్రలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ, ఇమ్యునైజేషన్, డేటా ఎంట్రీ అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ మండల వైద్యాధికారులు, సిహెచ్వోలు, సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్పీలు, ఏఎన్ఎంలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అన్ని మండలాలలో జింక్ మాత్రలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, ఇమ్యునైజేషన్, డేటా ఎంట్రీ అంశాలలో ప్రగతి సాధనలో వెనకబడిన వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్పీలు, ఏఎన్ఎంలతో కేసులు ఎందుకు వస్తున్నాయి, కారణాలు ఏమిటి తదితరాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధులలో నిర్లక్ష్యం గురించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలో జిల్లాలో డయేరియా ప్రబలకుండా నివారణ చర్యలను పటిష్టంగా అమలుపరచాలన్నారుప్రతి ఇంటికి ఆశా కార్యకర్త వెళ్లి రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం చేతులు పరిశుభ్రత గురించి త్రాగునీటి కలుషితం లేకుండా చూడడం పిల్లలకు డయేరియా వస్తే వెంటనే జింక్ మాత్రలు సరఫరా చేయడం తప్పనిసరిగా జరగాలన్నారు. అలాగే డయేరియా వస్తున్న ప్రాంతాలలో నీటి పరీక్షలు కూడా చేయాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున జూన్, జూలై మాసాలలో ఎక్కువగా కేసులు వస్తాయని, వాటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో నీటి నిల్వలు, నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. ఎక్కడైనా నీరు కలుషితం అయితే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రగతి సాధనలో వెనుక పడితే మెడికల్ అధికారులే బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వం వైద్య శాఖకు ఏఏ బాధ్యతలు అప్పగించింది అందులో మన పనితీరు ఎంత అన్నది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. మనలో కొంతమంది బాగా పని చేస్తూ ప్రగతి సాధనలో ముందున్నారు. ప్రగతిలో వెనుకబడిన వారు బాగా పనిచేస్తున్న వారితో మాట్లాడి లోపాలు గుర్తించి తమ పనితీరును సరిదిద్దుకోవాలి. ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవాలి. వైద్యశాఖ బాగా పనిచేస్తే వారికి మంచి పేరు వస్తుంది అలాగే ప్రజలకు ఎంతో మేలు కలుగుతుంది. ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఎంహెచ్ ఓ డాక్టర్ కె. కొండయ్య, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, జిల్లా మలేరియా అధికారి, డిపిఎమ్ఓ, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఎం ఎల్ హెచ్ పి లు, ఆశ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## -టిడిపి యువనేత మండిపల్లి రాహుల్ రెడ్డి



**అన్నమయ్య సూర్య వాస్తవం:** అవసరం నిమిత్తం వచ్చే ప్రతి ప్రజానీకానికి జవాబు దారి తనంగా సచివాలయం సిబ్బంది విధులు నిర్వర్తించాలినీ సూచించారు టిడిపి యువనేత మండిపల్లి రాహుల్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అరమాటి శివగంగి రెడ్డి.రాయచోటి పట్టణం 12 వ వార్డు లో సచివాలయం (మార్పు) ప్రారంభోత్సవం కార్యక్రమంలో సీనియర్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అరమాటి శివగంగి రెడ్డి,టిడిపి నేత రామ్మోహన్ రెడ్డి ఇతర కూటమి నేతలతో కలిసి టిడిపి యువనేత మండిపల్లి రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.వారికి వార్డు లోని స్థానిక కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు.అనంతరం వారికి గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులోని ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా సచివాలయాన్ని మార్పు చేయడం జరిగిందే తప్ప ఎటువంటి రాజకీయ కోణాలు లేవన్నారు.సమూలమైన మార్పు కోసం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి 175 స్థానాలకు 164 స్థానాలను ప్రజలు గెలిపించారన్నారు.20 సంవత్సరాల కష్టానికి ఫలితంగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి మంత్రి పదవి దక్కడం మన రాయచోటి ప్రజల అదృష్టం అన్నారు.మనకు ఇచ్చినటువంటి ధర్మాన్ని నిర్వర్తిస్తూ అందరినీ సముచిత స్థానంలొ గౌరవించాలి.పది మందికి సమస్యలు పరిష్కరించినప్పుడే మన వృత్తికి న్యాయం చేసినట్లవుతుందన్నారు.అందరిలో మార్పు తీసుకు వచ్చి అనేక రకాలైనటువంటి సమస్యలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో పరిష్కరించుకునే,రాయచోటి అభివృద్ధి పథంలో నడిపించే విదంగా మనమందరం కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు.

## సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు మొదలు

**-రాష్ట్ర బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత**



**అనంతపురం,సూర్య వాస్తవం:**గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన దిశా నిర్దేశంతో రాష్ట్ర, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్.సవిత పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం, సింగనమల, మడకశిర ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, ఎం.ఎస్.రాజులతో కలిసి మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు రావడం చాలా గర్వంగా ఉందని, నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర ముఖ్యమంత్రి అయితేనే సరైన బాటలో నడపగలరనే నమ్మకంతో ఎన్డీఏ ప్రభుత్వానికి రాష్ట్రంలో సంపూర్ణ మెజారిటీ ఇవ్వడం, అదేవిధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇద్దరు ఎంపీలను, 14 మంది ఎమ్మెల్యేలను ఎన్నికల్లో గెలిపించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది అంటే అది తెలుగుదేశం ప్రభుత్వం ఆధ్వర్యంలోనే జరిగిందని, గత ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో అయితే మాకు ఓటేశారో అదే నమ్మకాన్ని ఎన్డీఏ కూటమి నిలబెట్టుకుంటుందని, చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో అభివృద్ధి కనిపిస్తోందని, ఒకపక్క పోలవరం పనులు, మరోపక్క అమరావతి పనులు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల పరిధిలో అభివృద్ధి పనులు మొదలుపెట్టారన్నారు. గత ప్రభుత్వంలో బాధ్యత లేకపోవడంతోనే రాష్ట్రంలో ఈ పరిస్థితి వచ్చిందని, తమ ప్రభుత్వంలో అభివృద్ధి బాటలో వెళుతున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్, పరిశ్రమలు ఏర్పాటు, హార్టికల్చర్ హబ్ లాంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, కరువు జిల్లా అయిన ఉమ్మడి అనంతపై రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేకమైన ఆసక్తి ఉందని, కరువు జిల్లాకి కృష్ణా జలాలను తీసుకువచ్చిన అపర భగీరథుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు అంతా కలిసి జిల్లాను అభివృద్ధి బాటలో తీసుకెళ్తామన్నారు. 2014-19 కాలంలోనే బీసీ రెసిడెన్షియల్ హాస్టల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, గత ఐదేళ్ల కాలంలో కేవలం రెండు స్కూల్స్ మాత్రమే తీసుకువచ్చారని, బీసీ భవన్ లు కూడా తమ ప్రభుత్వంలోనే మంజూరు చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమకు దశా నిర్దేశం చేశారని, ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు వారికి అందుబాటులో ఉండాలని తెలియజేశారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలను పరిశీలన చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధితో పాటు సంక్షేమం గురించి కూడా ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీర్వాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. తమ ప్రభుత్వం చేనేతల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, చేనేతల అభివృద్ధి కోసం ప్రతి సోమవారం చేనేత దుస్తులు ధరించాలన్నారు.ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో 164 మంది ఎమ్మెల్యేలను అసెంబ్లీకి, 21 ఎంపీలను పార్లమెంటుకు పంపించిన ప్రజల రుణం తీర్చుకునే అవకాశం తమకు దక్కిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడతామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మొదటి సంతకం మెగా డీఎస్సీ పై చేశారని, తద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధాప్య, వికలాంగ పెన్షన్ల పెంపకానికి శ్రీకారం చుట్టి దేశంలో ఎక్కడా లేనివిధంగా 7,000 రూపాయల పెన్షన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తో సమావేశమై అనంతపురం జిల్లాకు హార్టికల్చర్ ఎయిర్ పోర్ట్ తో పాటు విమానాశ్రయాన్ని నిర్మించే, ఏర్పాటు చేసే ప్రయత్నాలు మొదలుపెట్టామన్నారు. అనంతపురం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్ ని కలిసి అనంతపురంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం నిధులు విడుదల చేయాలని కోరామన్నారు. అనంతపురం నగరాన్ని స్మార్ట్ సిటీగా చేసేందుకు దేశంలో మొట్టమొదటిగా స్మార్ట్ సిటీలను ఎవరైతే మొదలుపెట్టారో ఆ ఏజెన్సీ తో ప్రత్యేకంగా అనంతపురం నగరాన్ని రూపకల్పన చేస్తున్నామని, స్మార్ట్ సిటీ చేయాలంటే నగరానికి మరింత విస్తీర్ణం కావాలని, నాలుగైదు పంచాయతీలను కలపాల్సి ఉంటుందని, ఈ విషయమై టెక్నికల్ సందేహాలు కలెక్టర్ గారితో మాట్లాడుతున్నామన్నారు. రాబోవు పార్లమెంట్ సమావేశాల్లో జిల్లా సమస్యలను లేవనెత్తి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి పాల్గొన్నారు.

# స్నేహితుడుతో కలసి సొంత బావమరదిని హత్య చేసిన బావ

**అన్నమయ్య సూర్య వాస్తవం:** రాయచోటి టౌన్, రెడ్డీస్ కాలనీ లోని సిద్దిక్ మసీదు డౌన్ వీదిలో నివాసం ఉన్న షేక్ అబ్దుల్ రహీం, తండ్రి- రెడ్డి బాష, 22సం?లు అను అతడు గత కొంత కాలంగా రాయచోటి టౌన్, టాణా సమీపంలో గల మదరసా ఎదురుగా గల సందులో ఉన్న %ఖ+చీ% చికెన్ సెంటర్ లో కూలి పని చేస్తూ ఉండి, సొల్యూషన్ పీల్చడం, మద్యం తాగడం వంటి చెడు అలవాట్లు కలిగి, గత కొంత కాలంగా తన తల్లిని, సొంత అక్కను వేదిస్తూ డబ్బులు ఇవ్వమని వాళ్ళను నానా రకాలుగా ఇబ్బంది పెడుతూ ఉండగా వారు అతని వేదింపులు తట్టుకోలేక సదరు విషయం అబ్దుల్ రహీం సొంత పెద్ద అక్క భర్త అయిన షేక్ ఇర్షాద్ అలీ %డ% సూరా కు చెప్పగా అతను చాలా సార్లు అబ్దుల్ రహీం ను మందలించినా కుడా మారలేదని, అతనిని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని 06.07.2024 వ తేదీన రాత్రి సుమారు 09.30 గంటల ప్రాంతంలో సదరు ఇర్షాద్ అలీ తన చిన్ననాటి స్నేహితుడైన రాయచోటి టౌన్, రాజుల కాలనీ, శ్యామల వారిపల్లి నందు నివాసం ఉన్న సాయి కుమార్ కు విషయం చెప్పి అతనితో కలసి అబ్దుల్ రహీం వాళ్ళ ఇంటికి పోయి అతనిని తీసుకొని గున్నికుంట సమీపంలో గల సమాధుల వద్దకు పోయి అబ్దుల్ రహీం ను కొట్టి, చాకుతో గొంతు కోసి హత్య చేసి శవాన్ని అక్కడే కంప చెట్లలో పడ వేసి ఇద్దరూ పరారీలో ఉండగా, ఆ విషయంలో చని పోయిన అబ్దుల్ రహీం తండ్రి ఇచ్చిన పిర్యాదు పైన రాయచోటి అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

అరెస్ట్ కాబడిన ముద్దాయిల వివరాలు. షేక్ ఇర్షాద్ అలీ ఏ సూరా(28) తండ్రి. లేట్. మహమ్మద్ ఖాసిం, కులం- ముస్లిం, వృత్తి-కూలి, మహేబూబ్ నగర్, కొత్తపల్లి, రాయచోటి టౌన్, అన్నమయ్య జిల్లా. మండెం సాయి కుమాం(33) తండ్రి-లేట్. రామక్రిష్ణా రెడ్డి, కులం-కాపు, వృత్తి- కూలి, శ్యామలవారిపల్లి, రాజుల కాలనీ, రాయచోటి టౌన్, అన్నమయ్య జిల్లా.అయితే సదరు కేసు విచారణలో బాగంగా బుధవారం ఉదయం రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఇందార్జ్ ఇన్స్పెక్టర్ అయిన యం.చంద్ర శేఖర్ కి రాబడిన ముద్దాయిల సమాధారం పైన ఇన్స్పెక్టర్, యస్.ఐ భక్తవత్సలం మరియు సిబ్బంది, పంచాయతి దారులతోటి వీరబల్లి రింగ్ రోడ్ సమీపంలో ఉన్న కావల వాండ్లపల్లి గ్రామ క్రాస్ వద్ద సదరు ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక మొబైల్ పోన్ మరియు అబ్దుల్ రహీం ను చంపుటకు వారు వాడిన చాకును స్వాదీనం చేసు కోని సదరు పైన తెలిపిన ఇద్దరు ముద్దాయిలను రాజశ్రీ కోర్ట్ లో హాజరు పరచడం అయినది.




## ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంటికి.. మంత్రి సవితమ్మ

**-ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులు, టీడీపీ నాయకులు**



**అనంతపురం (సూర్య వాస్తవం):** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నివాసంలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ సందడి చేశారు. ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు బుధవారం ఉదయం ఆమె వచ్చారు. ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు మంత్రి సవితమ్మకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత నాయకులందర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ మంత్రి సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, జనసేన మహిళా విభాగం రాయలసీమ అధ్యక్షురాలు పెండ్యాల శ్రీలత కూడా పాల్గొన్నారు. అల్పాహార విందు అనంతరం నియోజకవర్గంలోని పలు అంశాల గురించి చర్చించారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో బీసీలు, అలాగే చేనేతలు ఉన్నారని.. వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని అంశాలు వచ్చేలా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దీనికి మంత్రి సవిత సానకూలంగా స్పందించారు. తనవంతు సహకారం కచ్చితంగా ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.

## అనంత ఎంపీ, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ను కలిసిన టిడిపి మైనారిటీ నాయకులు



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :**అనంతపురం తెలుగుదేశం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును అనంతపురం టిడిపి మైనార్టీ నాయకులు ఐ.ఏం.ఏం మహబూబ్ బాషా అనంతపురంలోని స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. ఐ.ఎం.ఎం భాషాతోపాటు టిప్పు సుల్తాన్ అభిమాన సంఘంఅధ్యక్షుడు జాకీర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ విద్యార్థి జిల్లా అధ్యక్షుడు చిన్న తదితరులు పాల్గొన్నారు

## మసుమా బీబీ, సారాన్ బీబీ దర్గా సంరక్షకులుగా ఏ.కాలేషా



**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** అనంతపురం నగరం లోని మసుమా బీబీ, సారాన్ బీబీ దర్గా సంరక్షకులుగా ఏ.కాలేషాను నియమించారు జామియా మస్జిద్ మూతవల్లి కే.ఏం షకీల్ షఫీ. ఈ సందర్భంగా మసుమా బీబీ దర్గా సంరక్షకులు కాలేషా కేఎం షకీల్ షఫీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇది దోమల కాలం.... వ్యాధుల కాలం....



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): భగభగమండే ఎండ వేడిమి నుంచి వర్షాకాలం ఉపశమనం కలిగించినా వ్యాధుల ముప్పు మాత్రం. వెంటాడుతుంటుంది. వాతావరణం మారిపోయింది. చల్లగాలులు, పర్నాలు. గాలిలో తేమ.. ఆవన్నీ ఇప్పుడు వాతావరణంలో భాగం. బుతుపవనాలు చురుకుగా కదులుతుండటంతో అన్నిచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. చల్లని. తడి వాతావరణం మన ఆరోగ్యంపై ప్రభావం చూపించే అవకాశం ఉంది. సాధారణంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా చక్కర్లు కొట్టి మనకు ఇబ్బంది కలిగిస్తాయి. వాటిలో కొన్ని ప్రాణాంతకమైనవి ఉంటాయి. వర్షం కారణంగా చాలాచోట్ల వాటర్ లాగింగ్, ధూళి కారణంగా దోమలు, ప్రమాదకరమైన బ్యాక్టీరియా పుడుతుంది. నీరు మరియు గాలి ద్వారా ఈ బ్యాక్టీరియా మనం తినే ఆహారం ద్వారా మన శరీరానికి చేరుకుంటుంది. ఇది జ్వరం, ఫ్లూ వంటి వ్యాధుల బారిన పడేలా చేస్తుంది. వర్షం కారణంగా ఇళ్లలోకి తేమ రావడం వల్ల తేమ సమస్య తలెత్తుతుంది. ఇళ్లలో తేమ పెరగడం వల్ల నల్ల ఫంగస్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. వల్ల ఫంగస్ వేసవిలో జన్మించినప్పటికీ, వర్షంతో వచ్చే తేమలో ఇది వేగంగా వ్యాపిస్తుంది. వర్షంలో సంభవించే వ్యాధులు, వాటిని నివారించే మార్గాలు తెలుసుకోవడం ద్వారా ఈ సీజన్లో అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్త పడొచ్చు.

## పశుగ్రాసంపై పాడి రైతులకు అవగాహన



**సిద్దవటం సూర్య వాస్తవం:** మండలంలోని నేకనాపురం గ్రామంలో పశుగ్రాస వారోత్స వాలు సందర్భంగా బుధవారం పాడి పశువుల రైతులకు పశు గ్రాసం పెంపకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డి. శారద తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి పశువులకు హైబ్రిడ్(ఏపిఏస్ఎన్) నేపీరియల్ పశుగ్రాసం వాడటం వలన పాల ఉత్పత్తి దిగుబడి, ఆధాయం ఉంటుందని రైతులకు తెలియజేశారు. ప్రతి పాడిరైతు పచ్చి పశుగ్రాసం కనీసం 10 సెంట్ల భూమిలోనైనా సాగు చేయాలన్నారు. పచ్చి పశుగ్రాసం తీసుకున్నచో బర్రెలు పాల ఉత్పత్తి దిగుబడికి రైతుకు గిట్టు బాటు ధర వచ్చే విధంగా అన్నీ విధాలా రైతులకు ఆధాయం ఉంటుందన్నారు. పాడి పశువుల రైతులు సబ్సిడీ ప్రకారం మొక్కజొన్న విత్తనాలు ఇస్తున్నామని ఆమె అన్నారు. డిప్యూటీ డైరెక్టర్ రమణయ్య మాట్లాడుతూ పాడి పశువుల రైతులు బర్రెల్లో పాల దిగుబడి పెంచడానికి ప్రతి ఒక్క రైతూ పశుగ్రాసం పెంచేందుకు తోడ్పడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్నీ విధాలుగా సమకూర్చుతుందన్నారు. మా సిబ్బంది ప్రతి గ్రామంలో పాడి పశువుల ఆరోగ్య సమస్యలపై ఎప్పటి కప్పుడు పర్యవేక్షణలో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం పశువుల ఆసుపత్రి అసిస్టెంటు డైరెక్టర్ లక్ష్మీదేవి, భాకరాపేట పశువైద్యాధికారి డాక్టర్ శివశంకర్. మాచుపల్లె వైద్యాధికారి డాక్టర్ స్వేత గ్రామ సర్పంచ్ ఈశ్వర్రెడ్డి, వెటనరీ అసిస్టెంటు, పాడి పశువుల రైతులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పాటుపడిన వారికి సముచిత స్థానం కల్పించాలి



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): పార్టీ కోసం పాటుపడిన వారికి సముచిత స్థానం కల్పించాలని ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ డాక్టర్ జి. వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి మంత్రి లోకేష్ ను కోరారు. బుధవారం విజయవాడలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మరియు ఆంధ్ర రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను ఆయన కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని గత 5 సంవత్సరాలలో ప్రొద్దుటూరు నుండి పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త ను గుర్తించాలన్నారు. గత ఐదేళ్ల వైసిపి రాక్షస పాలనలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఎన్నో కష్టాలను ఓర్చి తెలుగుదేశం పార్టీ జెండాను నిలబెట్టిన నాయకులకు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులులో సముచిత న్యాయం కల్పించాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అప్పటి ఎంఎల్ఏ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనుల్లో అవినీతి పై మరియు అధికార దుర్వినియోగంపై విజిలెన్స్ అధికారులతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు.

## సేవలు మావి ఆరోగ్యం మీది



**హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం)** హిందూపురం లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి రోహెల్ కుమార్ సూపర్డెంట్ మరియు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కోఆర్డినేటర్ శ్రీనివాసులు హిందూపురం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు డి రమేష్ కుమార్, హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్ వెంకటస్వామి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవలు మావి ఆరోగ్యం మీది అనే నినాదంతో హిందూపురం ఆసుపత్రిలో ఉచితంగా అన్ని సేవలు అందుబాటులో ఉంటాయని త్వరలో సిటీ స్కాన్ కూడా అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వాసుపత్రిలో డబ్బులు డిమాండ్ చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఆసుపత్రిలో సేవలు అందించకుండా ఏ ప్రభుత్వ డాక్టర్ అయినా తన పర్సనల్ క్లినిక్ కు రోగులను తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని క్రిమినల్ కేసులు కూడా పెడతామని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.

## పాఠశాలకు బీరువా వితరణ..



**గుత్తి, ( సూర్య వాస్తవం** )మండల పరిధిలోని బేతాపల్లి గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రొద్దుటూరు వాస్తవ్యులు మనోహార్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ తన కుమార్తె జన్మదినం పురస్కరించుకొని జ్యోతిక 16 వేల రూపాయలు విలువగల బీరువాను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నరేంద్రనాథ్ గౌడ్, నిరుపమ గణిత ఉపాధ్యాయులు 11 కుర్చీలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి ఉపాధ్యాయులు ఓబులపతి, సులోచన, సాధన, శివప్రసాద్, రవీంద్రనాథ్రెడ్డి, సుజాత, చంద్రకళ, నిరుపమ, రామకృష్ణయ్య, రత్నకుమారి, మాదన్న మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులం దరూ క్రమశిక్ష ణతో చదువుకోవాలన్నారు. దాత మనోహర్ కుమార్తె జ్యోతిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్ర నాథ్ గౌడ్ , నిరుపమ కు అభినందనలు తెలిపారు.

## అంగన్వాడీల సమస్యలపై ఆందోళనలు

**-సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్**



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం, ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ తో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ పేర్కొన్నారు. బుధవారం అంగన్వాడీల కోర్కెల దినోత్సవం సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని కోరారు. గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపుల ఆపాలని చెప్పారు. లేబర్ కోడ్ రద్దు చేయాలని తెలిపారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీదేవి, నగర కార్యదర్శి ఎంపి అంజనీదేవి మాట్లాడుతూ 42 రోజుల సమ్మె కాలంలో ప్రభుత్వం అంగీకరించిన ప్రభుత్వం అంగీకరించిన అంశాలకు జీవోలు విడుదల చేయాలని పేర్కొన్నారు. అంగన్వాడి ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని చెప్పారు. కాన్వెంట్లకు వెళ్లకుండా ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ప్రైవేట్ స్కూల్స్ వెళ్లకుండా సర్కులర్ ఇవ్వాలని కోరారు. అనంతరం ఆర్డిఓ వెంకటపతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐ.ఎన్ సుబ్బమ్మ, నాయకులు వసుంధర, కవిత, పోలమ్మ, సునీత, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఆసుపత్రి సిబ్బంది నిరసన

**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** బంగారుపాళ్యం మండలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రి సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో బుధవారం నిరసన వ్యక్తం చేయడం జరిగింది. తిరుపతి రుయా ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వర్తిస్తున్న యశోద పై దాడి జరిగిన సంఘటనపై ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ దీనిని తీవ్రంగా ఖండిస్తున్నది. భవిష్యత్తులో ఆసుపత్రి సిబ్బంది పైన దాడి జరగకుండా ప్రభుత్వ పెద్దలు తగు నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము. ఈ కార్యక్రమము ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ బంగారు పాలెం బ్రాంచ్ అధ్యక్షురాలు సుమతి భాయ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే. శిరీష, మెడికల్ సర్జన్ స్వరూప్, జనరల్ ఫిజీషియన్ శాలిని, డాక్టర్ విజయ్ కుమారి, బ్రాంచి కార్యదర్శి నిజాముద్దీన్, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# మాకొద్దీ..... మార్వాడి

**-మాఫియా తరహా కబంధహస్తాల్లో పలు వ్యాపారాలు**

**-అచ్చు గుద్దిన నకిలీ బ్రాండ్లతో విక్రయాలు..?**

**-వీరిని కట్టడి చేయాలని కదిరిలో వ్యాపార సంఘాల ఆందోళన**





**కదిరి (సూర్య వాస్తవం)** దక్షిణాది రాష్ట్రాల నుండి వలస వచ్చి స్థానిక చిరు వ్యాపారుల నడ్డి విరిగేలా ప్రవర్తిస్తూ తమ పొట్ట కొడుతున్న మార్వాడి వ్యాపారస్తులకు వ్యతిరేకంగా కదిరి పట్టణంలో బుధవారం స్థానిక వ్యాపార సంఘాలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారస్తులు మాట్లాడుతూ మార్వాడి వ్యాపారస్తులు కదిరి పట్టణంలో ప్రధాన కూడళ్లలో అధిక ధరలకు షాపు రూములు అద్దె పెంచి తమకు షాపు రూములు దక్కకుండా చేయడమే కాకుండా క్రయవిక్రయాలలో అమాయక వినియోగదారులకు నకిలీ వస్తువులను అతి తక్కువ ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్,ఆటోమొబైల్, ఎలక్ట్రికల్స్, మొబైల్ స్పేర్ పార్ట్స్ లాంటి పలు రంగాల తయారీ కేంద్రాలు వీరి గుప్పెట్లో ఉన్నాయని ఈ తయారీ సంస్థలు మార్వాడీలకు అతి తక్కువ ధరలకు విక్రయిస్తూ తమకు మాత్రం ఎక్కువ ధరలకు విక్రయిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాఫియా తరహా తలదన్నేలా వీరి వ్యాపారం అమాయక వినియోగదారుల జోబులకు చిల్లు పడుతోందని పేర్కొన్నారు. ఆటోమొబైల్, ఎలక్ట్రికల్స్ తదితర వస్తువులు అచ్చు గుద్దిన విధంగా నకిలీ వస్తువులను అతి తక్కువ ధరలకు వినియోగించి తమ నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్వాడి షాపుల నిర్వహణలో స్థానికుల పేరిట అనుమతులు పొంది వీరి కార్యకలాపాలకు మాత్రం స్థానికులకు ఏమాత్రం ఉపాధి కల్పించడం లేదని పేర్కొన్నారు తొలుత చిరు వ్యాపారులుగా ప్రవేశించి ఈస్ట్ ఇండియా కంపెనీ లాగా ప్రధాన వ్యాపారాలలో ప్రవేశించి ఆటోమొబైల్స్ ఎలక్ట్రానిక్స్ మొబైల్ స్పేర్ పార్ట్స్ ఎలక్ట్రికల్ రంగాలలో అవగాహన లేని అమాయక వినియోగదారులే లక్ష్యంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు బుధవారం కదిరి పట్టణంలో ఓ మార్వాడి షాపు వద్ద స్థానిక వ్యాపార సంఘ నాయకులు ప్రజలు వారికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అటుగా వెళుతున్న కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అక్కడకు చేరుకొని ఆందోళనకారులను నచ్చజెప్పి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొనడంతో ఆందోళనకారులు శాంతించారు

# మోదీ నియంతృత్వ విధనాలు వీడాలి

**-లేబర్ కోడ్‌లు రద్దు చేయాల్సిందే**

**-స్కీం వర్కర్‌లపై వేధింపులు ఆపకపోతే పోరాటమే**

**-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు**



**అనంతపురం (సూర్య వాస్తవం):** రెండు పర్యాయాలు స్వతాహాగ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి నేడు సంకీర్ణ ప్రభుత్వంగా ఏర్పడింది. గతంలో అనుసరించిన నియంతృత్వ విధానాలు, కార్మిక, కర్షక, ప్రజల వ్యతిరేక విధానాలు మోదీ ప్రభుత్వం వీడాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు దేశవ్యాప్త పిలుపులో భాగంగా కార్మికుల డిమాండ్స్‌డే సందర్భంగా కలెక్టరేట్ ఎదుట కార్మికులు ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ ఆహ్వానితులుగా, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాకు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోదీ ప్రభుత్వం 10 ఏళ్ల పరిపాలనంతా ఏకపక్ష్యంగా సాగిందని, కార్మికులు, కర్షకుల శ్రమను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేలా లేబర్ కోడ్‌లు తీసుకొచ్చిందన్నారు. ఎంతో కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చిందన్నారు. ఇది కార్మికులు తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు. 35 ఏళ్ల పాటు సేవలు అందించిన కార్మికులు, చిరుద్యోగులకు పదవి విమరణ తరువాత జీవన భద్రతను దూరం చేసేలా లేబర్ కోడ్‌లు ఉన్నాయని విమర్శించారు. తక్షణమే లేబర్ కోడ్‌లు ఉప సంహరించి 44 చట్టాలను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఉంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్డీఏలో భాగస్వామ్యంగా ఉందన్నారు. నియంతలా మోదీ వ్యవహరిచడానికి వీలు లేదన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నడుచుకోవాల్సి ఉందన్నారు. అలా కాదని వ్యవహరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతి పడుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన రోజు నుంచి రాష్ట్రంలో చిరుద్యోగులు, స్కీం వర్కర్‌లపై వేధింపులు, దాడులు, తొలగింపులకు అధికార పార్టీ నేతలు పాల్పడుతూ ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ఉద్యోగులు, స్కీం వర్కర్‌లు అందరూ ఓట్లు వేసి గెలిపించిన వారే అన్నారు. 20 ఏళ్లుగా పని చేస్తున్న వారిని తొలగించే అధికారం రాజకీయ నాయకులు ఎలా వస్తుందన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా తొలగింపులు జరగితే ఎలా అంటూ ప్రశ్నించారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, విఓఏలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితర కార్మికులు ఉన్న ఫలంగా తొలగించాలని చూడటం సరికాదన్నారు. ఇలాంటి చర్యలు రాష్ట్ర ప్రభుత్వం నియంత్రించి పూర్తిగా కట్టడి చేయాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ స్కీం వర్కర్‌లపై రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలన్నారు. మారిన ముఖ్యమంత్రి నంటున్న చంద్రబాబు గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరించడం అన్యాయంగా ఉందన్నారు. ఉద్యోగుల ఓట్లతోనే అధికారంలోకి వచ్చారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించుకోవాలన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక పోరాటాలు ఉత్పన్నం కాకమునుపే మేలుకోవాలన్నారు. వారిని యధతదంగా విధుల్లో కొనసాగించాలన్నారు. వేధింపులు, తొలగింపులు ఆపాలన్నారు. లేని పక్ష్యంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్, నగర కార్యదర్శులు ముర్తుజా, వెంకటనారాయణ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శకుంతల, రమాదేవి, సిఐటియు నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏటిఎం.నాగరాజు, తిరమలేసు, ఆదినారాయణ, ఎర్రిస్వామి, లక్ష్మినరసమ్మ, అంజి, గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ ప్రసాద్, బాలాజీ నాయక్, మెడికల్ రెప్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సురేంద్ర, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు భారతి, మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల యూనియన్ అధ్యక్షురాలు సరస్వతి, శ్రీరామిరెడ్డి కార్మికుల యూనియన్ రాము, సోము, శ్రీసత్యసాయి కార్మికుల యూనియన్ నాయకులు శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, ఐఎంఎల్ డిపో హమాలీ యూనియన్ నాయకులు తిరుపాల్, సివిల్ సప్లరు హమాలీ యూనియన్ నాయకులు సుభహాన్, కిష్ట, భగత్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఆది, ఆజాం, శివ ప్రసాద్, ప్రకృతి వ్యవసాయ కార్మికుల సంఘం నాగరాజు, విఓఏల సంఘం నాయకులు దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# గూగూడులో కొలువుదీరిన కుల్లాయి స్వామి



నార్పల సూర్య వాస్తవం: మతసామరస్యానికి ప్రతీక గూ గూడు లో బుధ వారం కుల్లాయ స్వామినీ మకానంలో ఆలయ అర్చకులు కొలువు దీర్చారు.ఈనెల 07న గూ గూడు కుళ్ళయ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన విషయం పాఠకులకు విదితమే.దీనిలో భాగంగా నాల్గవరోజు తెల్లవారుజామున ఆలయ అర్చకులు హుసెనప్ప, సాకీర్ లు కుల్లాయ స్వామి తోపాటు చిన్నకుళ్ళయ స్వామి పీర్ల దేవళ్ళను తయారుచేసి భక్తుల సందర్శనార్థం మకానంలో కొలువు దీర్చారు.ఏడాదిగా భక్తులు కన్నులు కాయలు కాసెలాగా ఎదురుచూసిన వార్కి కనువిందు చేస్తూ దర్శనభాగ్యం కలగడంతో ఆనందంతో పరవశించి పోయారు.చెక్కెర చదివింపులు చేశారు. సామాజిక సేవకులు ప్రణీత్ కుల్లాయ స్వామిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో



ఈఓ సాకేపురం శోభ సర్పంచు రమణ కుమారి గ్రామస్తులు ఓబులేసు,రాజన్న,జాఫర్,నరసింహులు,లింగమయ్య,రాజారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి

**-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**




**కడప బ్యూరో సూర్య వాస్తవం:** క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయని.. ఆ దిశగా రాష్ట్ర.ప్రభుత్వం క్రీడా రంగాన్ని. ప్రోత్సహిస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం పులివెందుల వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో.. "2వ హాకీ ఇండియా జూనియర్ మెన్‌ఉమెన్ సౌత్ జోన్ ఛాంపియన్ షిప్-2024" క్రీడాపోటీలను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రితో పాటు.. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి రవీంద్రనాథ్ రెడ్డి (బి.టెక్ రవి)లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని.. మన రాష్ట్రం నుండి ఎంతోమంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా గుర్తింపు పొందారన్నారు. మన రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కంటే క్రీడాకారులకు అత్యంత ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతోందన్నారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ క్రీడ అయిన హాకీ సౌత్ జోన్ టోర్నమెంటును పులివెందుల పట్టణంలో నిర్వహించుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ.. ప్రతి జిల్లాలో గ్రామీణ స్థాయి నుండి క్రీడా అణిముత్యాలను దేశ, ప్రపంచస్థాయిలో మెరిసేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ రెడ్డి (బి టెక్. రవి)మాట్లాడుతూ... హాకీ మన జాతీయ క్రీడగా ఎంతో ప్రాచుర్యం పొందిందన్నారు మన ముఖ్యమంత్రి క్రీడా రంగంపై అత్యంత శ్రద్ధ వహిస్తుండడం మన అదృష్టం అన్నారు. భవిష్యత్తులో శాప్ సంస్థ మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర హాకీ అసోసియేషన్ ఆర్కిటెక్ నిరంజన్ రెడ్డి, ప్రెసిడెంట్ చాణిక్య రాజు, డిఎస్డీఓ జగన్నాథ్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ సిద్దారెడ్డి నుండి వచ్చిన క్రీడాకారులు, కోచ్ లు, శాప్ సిబ్బంది, క్రీడాభిమానులు పాల్గొన్నారు.




## ఆ స్థలంలో ప్రభుత్వ గోదామును ఏర్పాటు చేస్తాం - ఎమ్మెల్యే పుట్ట



**మైదుకూరు సూర్య వాస్తవం:** ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరుస్తామని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. మైదుకూరు మున్సిపాలిటీలో చైర్మన్ మార్చునూరు చంద్ర అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తో పాటు మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా కౌన్సిలర్లు పాల్గొన్నారు. తొలి సమావేశంలో సందర్భంగా మైదుకూరు నంద్యాల రోడ్డుకు సంతను మారుస్తూ కౌన్సిల్ తీర్మానం ఆమోదం తెలపాలని కోరిన కౌన్సిలర్ సుమలత ఇతర కౌన్సిలర్ లు ఆమోదం తెలిపిన మెజారిటీ కౌన్సిలర్ లు పశువుల సంతను పాత చోట నంద్యాల రోడ్డులో ఏర్పాటు చేసి .బద్వేల్ రోడ్డు సంత స్థానంలో ప్రభుత్వ గోదాములు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్,కడప రోడ్డు లో ఉన్న పెట్రోల్ బంక్ వంకను ఆక్రమించారని స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరిన కౌన్సెలర్ సుమలత పుట్ట సుధాకర్ యాదవ్ గారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముడియం ప్రసాద్, దాసరి బాబు, రాకెట్ రఫీ, పాశం మారుతి పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**నార్పల సూర్య వాస్తవం:** అంగన్వాడీ వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తంచాలని మండలాంగన్వాడి వర్కర్లు ప్రాజెక్టు అధ్యక్చురాలు డొక్కా శ్రీదేవి డిమాండు చేశారు.మండల కేంద్రమైన నార్పల లోని తహసీల్దార్ కేంద్రంలో అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ లను బలోపేతం చేయాలన్నారు.బడ్జెట్ కేటాయించాలన్నారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్యాత్యూటి అమలు చేయాలన్నారు. ఐఎల్ సి సిఫారస్యు ల ప్రకారం కనీస వేతనం రూ 26, వేలు ఇవ్వాలన్నారు.పెన్షన్, పిఫ్,ఐఎస్ఐ అమలు చేయాలని, 42రోజుల సమ్మె కాలంలో ప్రభుత్వ మినిట్ కాఫీ లో అంగీకరించిన అంశాలు జీఓ ఇవ్వాలన్నారు.అంగన్వాడీ వర్కర్లు రాజ కీయ వేదింపులు ఆపాలన్నరు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు రామంజినమ్మ,రేణుక,రమాదేవి,లలిత, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన అక్రమ సంబంధం



**నిమ్మనపల్లె సూర్య వాస్తవం:** వివాహేతర సంబంధం ఒకరిని బలితీసుకుంది. మదనపల్లె డీఎస్పీ ప్రసాదరెడ్డి వివరాల మేరకు, నిమ్మనపల్లె మండలం దివిటివారిపల్లె వద్ద గత నెల 27న మహిళ హత్యకు గురైంది. మృతురాలు పలమనేరు నాగులరాళ్ల వీధి గణపతి భార్య భారతి (20)గా గుర్తించారు. నెల్లూరు జిల్లా కోవూరుకు చెందిన రవితో వివాహేతర సంబంధం ఉండటంతో ఆమె భర్త హత్య చేశాడు. సీఐ సద్గురుడు, ఎస్ఐ లోకేష్ రెడ్డి నిమ్మనపల్లె క్రాస్ లో మంగళవారం నిందితుడిని అరెస్టు చేశారు.

## శ్రీ చైతన్య స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

**-స్కూలు ఒకటే పేర్లు రెండు**



**పత్తికొండ (సూర్య వాస్తవం) :**పత్తికొండలోని ప్రభుత్వ బాలుర హైస్కూలులో తనిఖీలో ఉన్న డి.ఇ.ఓ. మరియు ఇన్చార్జ్ ఆర్.జె.డి, అయిన శ్యాముల్‌కు మన్ కి బాత్ జిల్లా కోకన్వీనర్ కరణం నరేష్,ఏబీవీపీ సీనియర్ నాయకుడు సోమన్న లు వినతి పత్రాన్ని ఇచ్చారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ యశోదగార్డెన్ స్కూల్ పేరుపై రికాగ్నేషన్ ఉన్నప్పటికి, ప్రస్తుతము శ్రీచైతన్య స్కూలు పేరుతో యాజమాన్యం నడుపుతున్నారు. పత్తికొండ ప్రజల నుండి శ్రీ చైతన్య స్కూల్ పేరు చెప్పి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రుల జేబులను కొల్లగొడుతున్నారు అంతే కాకుండా విద్యార్థి తల్లిదండ్రుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.అన్నారు. దినిపై 20-06-2024న మండల విద్యాధికారికి ఫిర్యాదు చేసినా, అయన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాడు. గత 15 రోజుల క్రితం స్కూల్ నందు పని చేస్తున్నటువంటి కంప్యూటర్ టీచర్ అయిన రాఘవేంద్ర, 8వ తరగతి చదువుతున్న విద్యార్థినిని ట్యూషన్ చెప్తానంటూ తన ఇంటికి తీసుకెళ్ళి ప్రేమాయణం నడిపి, ఆ అమ్మాయిని తీసుకుని ఎక్కడికో వెళ్ళిపోయాడు.ఇలాంటి సంఘటనలు జరిగినా కూడా స్థానిక మండల విద్యాధికారి ఇప్పటి వరకూ శ్రీ చైతన్య స్కూలు యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. శ్రీ చైతన్య స్కూలు యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకుని ఆ యొక్క స్కూలును వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో హజావలి, ముని,రాజు, వీరేస్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిని కలసిన బీటెక్ రవి

కడప సూర్య వాస్తవం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఘన స్వాగత పలికిన పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పులివెందుల పర్యటనలో భాగంగా రాయచోటి నుండి బయలుదేరి వెళ్లిన లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్‌రెడ్డికి పులివెందుల నియోజకవర్గం, చక్రాయపేట మండలం నాగలగుట్ట పల్లెలో ఘనస్వాగతం పలికిన లిపులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ నైతిక విలువలతో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



**బద్వేలు, సూర్య వాస్తవం:** పట్టణంలోని ఉర్దూ హైస్కూల్ నందు 2023 -2024 విద్యా సంవత్సరంలో ఎస్.ఎస్.సి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రము ఆవాజ్ కమిటీ,మహనీయుల ఆశయాల సాధన కమిటీల ఆధ్వర్యాన,కీ.శే మారెల్ల నరసింహ్ములు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ బద్వేలు వారి సహకారంతో ఇచ్చుటకు నిర్ణయించడమైనది. కావున ఆవాజ్ కమిటి సభ్యులు,ముస్లిం మైనారిటీ నాయకులు, మహనీయుల ఆశయాల సాధన కమిటి సభ్యులు మరియు ట్రస్ట్ సభ్యులు సహకరించి కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నామని ఎస్.ఎ సత్తార్, అధ్యక్షులు, బద్వేలు ఆవాజ్ కమిటీ వారు తెలిపారు.

## రేపు దువ్వూరు మండల సర్వసభ్య సమావేశం

**దువ్వూరు,సూర్య వాస్తవం :** దువ్వూరు మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి ఎస్.సుగుణ శ్రీ పేర్కొన్నారు.బుధవారం ఎంపీడీవో ఎస్. సుగుణ శ్రీ తన కార్యాలయంలో మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశం మండల ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశానికి శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ హాజరవు తున్నట్లు ఆమె తెలిపారు. కావున మండలంలోని జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, ప్రజా ప్రతిని ధులు, అన్ని శాఖల అధికా రులు తమ శాఖల నివేదికలతో తప్ప కుండా హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

## కబ్జా చేసిన భూములు పేదలకు పంచి పెట్టాలి



**రాజంపేటటౌన్ సూర్య వాస్తవం:**అన్నమయ్య జిల్లా: ప్రస్తుత రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అధికారులను బెదిరించి ప్రభుత్వ భూములను అడ్డగోలుగా ఆక్రమించి తన వారిపేరిట తప్పుడు పత్రాలు సృష్టించుకుని అనుభవిస్తున్న కబ్జా భూములను పేదలకు పంచి పెట్టాలని టిడిపి రూరల్ మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది జనవరి 13వ తేదీన ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి స్వయంగా పాత్రికేయుల సమావేశంలో తాను ఆక్రమించుకున్న భూములు సేవా కార్యక్రమాలకు వినియోగిస్తానని చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు.. అధికారం అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా ప్రభుత్వ భూములు ఆక్రమించి ఎస్టేట్లు కట్టుకున్న వారికి ప్రోటోకాల్ పై మాట్లాడే అర్హత లేదని తేల్చి చెప్పారు.. ఆక్రమించిన భూములు, ఆస్తులు తిరిగి పేదలకు అప్పజెప్పే రోజున తనకు ప్రోటోకాల్ వర్తింప చేస్తామని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ళ చంద్రమౌళి, టిడిపి నాయకులు గంప శివ, రవి, సర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక స్టాక్ పాయింట్లు పెంచి నిర్మాణ రంగాన్ని ఆదుకోవాలి

### -అన్నమయ్య జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్



**రాజంపేట డివిజన్ ప్రతినిధి సూర్య వాస్తవం:**ఇసుక స్టాక్ పాయింట్లు పెంచి గత ఐదేళ్లుగా కుదేలైన నిర్మాణ రంగాన్ని ఆదుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన రాయచోటిలోని కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా భాద్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ శ్రీ చామకూరి శ్రీధర్ కు శుభాకాంక్షలు తెలిపి వారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం తరువాత భవన నిర్మాణ రంగం రాష్ట్రంలో రెండవ అతిపెద్ద రంగం. వైసీపీ అడ్డగోలు విధానాల వలన సామాన్యులకు ఇసుక అందక గత ఐదేళ్లలో నిర్మాణరంగం అతలాకుతలమై సామాన్య ప్రజలు రోడ్డున పడ్డారని అన్నారు. నేడు ఎన్డీఏ కూటమిలో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేసినప్పటికీ గత ఐదేళ్లలో వైకాపా అందిన కాడికి ఇసుక తోడేయడం వలన ఇసుక స్టాక్ పాయింట్లు లలో లభ్యం కావడం లేదని అన్నారు. ప్రస్తుతం రాజంపేట, రైల్వే కోడూరులలో మందరం, మంగంపేట స్టాక్ పాయింట్లు లలోనే ఇసుకకు అనుమతి ఇవ్వడంతో వినియోగదారులకు ఇసుక లభ్యం కావడం లేదని తెలిపారు. సమస్యకు ప్రాత్యామ్నాయంగా గతంలో ఉన్నటువంటి బెస్తపల్లె ఇసుక రీచ్ ను పునరుద్దరణ చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు సాయి లోకేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ రాజు, నిర్మల్ కుమార్, హరిబాబు, శ్రీనివాసులు రెడ్డి, కృష్ణ యాదవ్, షబ్బీర్ అహ్మద్, సుబ్బారాయుడు, కృష్ణయ్య, మాధవయ్య, కుమార్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం ప్రజల కష్టాలు “కడ” తీర్చేనా

### - నాడు అధోగతి.. నేడు పురోగతి

### - కడకు ఐపీఎస్ స్థాయి అధికారి నియామకం



**కుప్పం, సూర్య వాస్తవం:** కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) ప్రాజెక్టు మళ్ళీ తెరపైకి వచ్చింది. 2014 నుంచి 2019 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గ అభివృద్ధి కోసం “కడ” కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దాని ఊసే ఎత్తలేదు. దీంతో కడ కార్యకలాపాలు నిస్తేజమయ్యాయి. ఈ నేపథ్యంలో మళ్ల అధికారాన్ని తెలుగుదేశం పార్టీ చేజిక్కించుకుంది.కుప్పం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో నియోజకవర్గ ప్రత్యేక పాలన కోసం” కడ” కార్యాలయ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. దీనికోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేసింది. అంతేకాకుండా కడ కార్యాలయ నిర్వహణ కోసం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ ను కడ ప్రాజెక్టు డైరెక్టర్గా నియమించింది. ఇటీవల కుప్పం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గంలో అభివృద్ధి కోసం కడ కార్యాలయానికి మళ్లీ జవసత్వాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. అదే మాట ప్రకారం ఆగమేఘాలమీద దానికోసం ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులను జారీ చేశారు. ఇందులో భాగంగా నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న వికాస్ మర్మత్ బదిలీపై వచ్చిన తర్వాత కుప్పం ప్రాజెక్ట్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇదిలా ఉండగా కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసిన తెలుగుదేశం పార్టీ దాని అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు సన్నద్ధమవుతోంది. ప్రధానంగా కుప్పం నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలలో భాగంగా తొలుత హంద్రీనీవా కాలువను ఏడాదిలోపు పూర్తిచేసే ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఈ కాలువ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సుమారు 123 కిలోమీటర్ల కాలువ పనులు పూర్తయితే పలమనేరు, కుప్పం, నియోజకవర్గాల్లోని ఎనిమిది మండలాల్లో 110 చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా నీరు అందుతుంది. ఏ నియోజకవర్గాల పరిధిలోని 6300 ఎకరాల ఆయకట్టు భూములన్నీ బంగారాన్ని పండిస్తాయని గత పర్యటనలో ముఖ్యమంత్రి చెప్పారు. దాంతోపాటు సాగునీరు తాగునీటికి ఇబ్బందుల లేకుండా పూర్తిగా ఈ సమస్యకు పరిష్కారం చూపే విధంగా అధికారులు ప్రయత్నిస్తున్నారు .అంతేకాకుండా కుప్పం నియోజకవర్గంలో రెండు రిజర్వాయర్ల నిర్మాణానికి కూడా చంద్రబాబు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా శాంతిపురం మండల పరిధిలోని మాదనపల్లె వద్ద 0.35 టీఎంసీలు, గుడుపల్లి మండలం యామగానపల్లెలో 0.71 టీఎంసీల సామర్థ్యంతో రెండు రిజర్వాయర్లను నిర్మించేందుకు ముఖ్యమంత్రి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఈ రెండు రిజర్వాయర్ల నిర్మాణం కోసం 535 కోట్ల రూపాయల అంచనాతో నిధులు విడుదల కావాల్సి ఉంది. దీంతోపాటు కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల అభివృద్ధి కోసం పాలనా నిర్వహణ ‘ కడ’ ఆధ్వర్యంలో జరగనుంది. అందులో భాగంగా గ్రామీణ నీటి సరఫరా, రహదారులు, పార్కులు, స్మశాన వాటికలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, దేవాలయాలు, ప్రజాసౌచాలయాలు, చెత్త సంపద తయారీ కేంద్రాలు, రైల్వే వ్యవస్థ, ఇరిగేషన్, గ్రంథాలయాలు, కుప్పం బస్టాండ్ ను ఆధునికరించడం, పారిశ్రామిక విధానం, వాటి అనుమతులు, రెస్కో సేవలు అన్ని “కడ” కార్యాలయ పరిధిలో కి రానున్నాయని వినికిడి, కుప్పం మున్సిపాలిటీ తోపాటు నియోజకవర్గ స్థాయిలో అత్యాధునిక హంగులతో అభివృద్ధి పనులు జరగనన్నట్లు స్పష్టమవుతోంది. కాగా రానున్న ఐదేళ్ల కాలంలో కుప్పం రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం కృతనశ్చయంతో ఉందని ఆ పార్టీ శ్రేణులు తెలిపాయి. కాకపోతే 2014 నుంచి 19 వరకు కడా కార్యాలయాన్ని శాంతిపురం మండలంలోని నాక్ భవనం లో నిర్వహించేవారు. ప్రస్తుతం ఆ భవనాన్ని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రం (ఐటిఐ) కోసం ప్రభుత్వం కేటాయించింది. ప్రస్తుతం అందులో సుమారు 270 మంది విద్యార్థులు పారిశ్రామిక శిక్షణ తీసుకుంటున్నారు.దీంతో కడ కార్యాలయం కోసం గణేష్ పురం వద్ద ఉన్న నాక్ భవనాన్ని కడ కార్యాలయం నిర్వహణ కోసం అధికారులు పరిశీలించనున్నారు.

## ఉచితంగా ఇసుకతో వైసిపి నాయకుల గుండెల్లో వణుకు : కడప మాజీ డిప్యూటీ మేయర్



**కడప సూర్య వాస్తవం ప్రతినిధి:** ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు మాట్లాడుతూ ఉచిత ఇసుక పేరుతో టిడిపి వసూళ్లకు పాల్పడుతుందని చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు వైసిపి ప్రభుత్వం లో నాయకులు ఇష్టానుసారంగా ఇసుకను వేరే రాష్ట్రాలకు అమ్ముకుని కోట్ల రూపాయలకు దండుకున్నారని ఇప్పుడు పేదలకు చంద్రబాబు ఉచితంగా ఇసుక ఇస్తుండడంతో వైసిపి నాయకులు చూసి ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు జగన్ ప్రభుత్వంలో కార్మికులు, పేదలు వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఇసుక అందుకా ఐదేళ్లపాటు ఉపాధి లేక అలమటించారని ముఖ్య మంత్రి చంద్రబాబు ఉచిత ఇసుక అందించడంతో అన్ని రంగాల్లోని కార్మికులకు పని దొరికి సుఖంగా ఉంటే ఓర్వలేక ఉచిత ఇసుక పథకంపై కుట్రపూరితకంగా వైసిపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు పేదలకు ఇచ్చిన ప్రతి హామీని ఎన్డీఏ ప్రభుత్వం నెరవేస్తుం దని అందుకు అనుగుణంగా చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లి ప్రతి నిరుపేదకు ఉపాధి కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు అధికారంలోకి చంద్రబాబు వచ్చిన నెలలోనే చంద్రబాబు హామీలు నెరవేరుస్తుంటే వైసిపి నాయకులు తట్టుకోలేకపోతున్నారని మండిపడ్డారు.

## అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పని చేద్దాం

### - మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



**చెన్నూరు, సూర్య వాస్తవం** : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి చెన్నూరు మండలాన్ని మోడల్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, బుధవారం స్థానిక మండల సబా భవనం నందు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు, ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో మండల ప్రజలకు తాను ఏవైతే హామీలు ఇచ్చాను వాటన్నిటిని నెరవేర్చే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు, ముఖ్యంగా త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు విషయంలో అధికారులు ఎక్కడెక్కడ ఇబ్బందులు ఉన్నాయో గుర్తించి వాటన్నిటిని తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు, అదేవిధంగా చెన్నూరు కొత్త రోడ్డు వద్ద జాతీయ రహదారికి ఇరువైపులా ఇండ్లు ఇళ్ల స్థలాలు కోల్పోయిన బాధితులకు ఇంతవరకు ఎందుకు ఇంటి స్థలాలు గాని, వారికి పక్కా గృహాలు గాని మంజూరు చేయలేదని ఆయన తాసిల్దార్ ప్రకాష్ బాబును ప్రశ్నించారు, వీలైనంత తొందరగా వారికి ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా చూడాలని తెలిపారు, అలాగే చెన్నూరు కేసీ కెనాల్ మెయిన్ కాలవకు కాలువ ఇరువైపులా ఉన్న వారు తమ బాత్రూములకు సంబంధించిన మురుగు నీటిని కాలువలలోకి వదులుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. వారందరికీ తక్షణమే నోటీసులు ఇచ్చి పది రోజులలోగా కాలువలోకి నీళ్లు వదలకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని ఆయన పంచాయతీ కార్యదర్శి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు దీనిపై చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఆయన వారిని ఆదేశించారు, మండలంలో ఎక్కడెక్కడ ఏ ఏ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయో ఆ పనులకు సంబంధించిన సమగ్రమైన సమాచారంతో తన వద్దకు ఆయా అధికారులు రావాలని వాటన్నిటిని పరిశీలించి పనులు కొనసాగేందుకు అందరం కలిసికట్టుగా పని చేద్దామని ఆయన అధికారులకు తెలియజేశారు, అదేవిధంగా చెన్నూరుపోలీస్ స్టేషన్ వద్దనుండి పాత బస్టాండ్ వరకు ఏవైతే రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలకు గురయ్యాయో వాటన్నిటిపై సర్వే నిర్వహించి వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు,

**నేషనల్ హైవే అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే**

జాతీయ రహదారి అధికారుల తీరు బాగోలేదని జాతీయ రహదారి నిర్మించి టోల్గేట్ పెట్టి డబ్బులు వసూలు చేసుకోవడం తప్ప అక్కడి ప్రజల పట్టించుకున్న దాఖలాలు లేవని కనీస అవసరాలు కూడా తీర్చలేని విధంగా నేషనల్ హైవే అధికారుల తీరు ఉందని ఇలాగైతే టోల్గేట్ మూసివేయాల్సి వస్తుందని హైవే అధికారులకు తీరుపై ఎమ్మెల్యే మండిపడ్డారు, చెన్నూరు కొత్త రోడ్డు వద్ద ఇప్పటివరకు బస్ షెల్టర్ గాని, సర్వీస్ రోడ్లు గాని, డ్రైనేజీ వ్యవస్థ గాని పట్టించుకున్న పాపాన పోలేదని నేషనల్ హైవే అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎన్నో నిండు ప్రాణాలు ప్రమాదవశాత్తు గాలిలో కలిసిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మండల అధికారులు అందరూ కూడా ఈ సమావేశంలో ఏవైతే ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారో ఆ సమస్యలన్నిటిని కూడా మళ్లీ వచ్చే సమావేశానికల్లా పూర్తిచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలోఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, తహశీల్దార్ ప్రకాష్ బాబు, టిడిపి మండల కన్వీనర్ కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ బి చెన్నారెడ్డి, డాక్టర్ సతీష్, డాక్టర్ వంశీకృష్ణ, ట్రాన్స్కో ఏ ఈ రామలింగారెడ్డి, పి ఆర్ డి ఈ మురళి, ఎంఈఓ గంగిరెడ్డి, ఏ పీ ఓ శైలజ, ఏవో శ్రీదేవి, ఐసిడిఎస్ సిడిపిఓ రమాదేవి, వెటర్నరీ డాక్టర్ ఉపేంద్ర, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఏపిఎం గంగాధర్, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే పుత్త కృష్ణచైతన్య రెడ్డి

**చెన్నూరు, సూర్య వాస్తవం:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ల్యాబ్ లు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని కమలాపురం శాసనసభ్యులు. పుత్త కృష్ణ చైతన్య రెడ్డి హామీ ఇచ్చారు. మండల కేంద్రమైన చెన్నూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల. బాలికల జూనియర్ కళాశాలను బుధవారం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి సందర్శించారు. జూనియర్ కళాశాల బాలికల ఉన్నత పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు ఉపాధ్యాయుల పనితీరుపై ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నాదేవి ని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు స్టూడెంట్ కిడ్స్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువులో రాణించాలని విద్యార్థులను కోరారు. ప్రస్తుతం ఉన్న పాఠశాల ఆవరణంలో చిన్న వయసులో తోటి పిల్లలతో ఆటలు ఆడుకుండే వారిని తాత అవ్వ సొంత గ్రామం చెన్నూరు అని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాలలో పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషియాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చక్కగా అందివ్వాలని కోరారు. ప్రతి పాఠశాలకు మౌలిక సదుపాయాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి. గంగిరెడ్డి. టు విద్యాశాఖ అధికారి సునీత. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నదేవి. ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ. తాసిల్దార్ ప్రకాష్ బాబు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పొట్టి పాటీ రాణా ప్రతాప్ రెడ్డి. ఉపాధ్యాయులు. విద్యార్థులు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి విధానాన్ని మార్చాలి

### -ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేకులకుంట రామాంజినేయులు




**అనంతపురం వైద్యం సూర్య వాస్తవం:** జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల కాలం నుండి ఓపి కేంద్రం వద్ద ఆధార్, ఫోన్ నెంబర్, ఓటిపి సేకరణను ఆపివేయాలని రేకులకుంట రామాంజినేయులు డిమాండ్ చేశారు. పలు అనారోగ్య సమస్యలపై వేరువేరు దూర ప్రాంతాల నుండి అత్యవసరంగా ఆసుపత్రికి వచ్చే క్రమంలో వైద్యసేవలందే మొదటి దశలోనే ఓపి తీసుకునేందుకు వెళితే ఎప్పుడూ లేని విధంగా ఇటీవల కాలం నుండి ఆధార్ నంబర్ మొబైల్ నెంబర్ ఓటిపిని చెప్పమని ఆసుపత్రికి వచ్చే రోగులను పడిగాపులు కాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ పేరుపై సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి పరిస్థితులను మార్చాలని ఆయన కోరారు. ప్రస్తుత ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి వీటిపై చొరవ చూపాలని రోగులు మరియు వారి సహచరులు ఆవేదన వ్యక్తంచేశారు. ఆరోగ్య సమస్యలతో ముందే డీలా పడిపోయి ఆసుపత్రులకు వస్తే ఇక్కడ కూడా వారికి వైద్య సేవలు అందించకనే ఈ ఈ ఓటిపి విధానాన్ని గమనించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పేషెంట్లు వారి సహచరులు మద్దతు పలికారు.

## ముగిసిన ఉపాధ్యాయుల టీచ్ టూల్ శిక్షణ



**రాజంపేట రూరల్ సూర్య వాస్తవం :**టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు భోధనా నైపుణ్యమును మెరుగు పరచుకొని ఈ నైపుణ్యమును వారు పాఠశాల సందర్శనలు ఉప యోగించుకొని విద్యార్థుల యొక్క విద్యా ప్రగతి అభివృద్ధి చెందుటకు కృషి చేస్తారని కోర్స్ డైరెక్టర్ భారతి తెలిపారు.బుధవారం రాజంపేట మండలం కొత్త బోయిన పల్లె ఎస్.జె యస్ యం జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం డివిజన్‌నుంచి ఎంపికచేసిన ఉపాధ్యాయులకు నిర్వహిం చారు. గత తొమ్మిది రోజులుగా ఈ శిక్షణా కార్యక్రమను నిర్వహించారు. కోర్స్ ఇన్చార్జి లు చక్రధర్ రాజు,రఘునాథరాజు లు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యా యుడు బాగా తర్ఫీదు పొంది విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడతారని తెలిపారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు పరీక్షలు నిర్వహించారు. వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్పిలు శివరాం ప్రసాద్, రాజేష్,కృష్ణ,అశోక్ కుమార్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**లక్కిరెడ్డిపల్లె సూర్య వాస్తవం:** అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని లక్కిరెడ్డి పల్లె ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి పేర్కొన్నారు. బుధవారం ఐసిడిఎస్ కార్యాలయంలో జాతీయ అంగన్వాడీల కోర్కెల దినోత్సవం సందర్భంగా సిడిపిఓ పద్మావతికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని ఐఎల్సి సిఫార్సు ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 42 రోజుల సమ్మె కాలంలోని సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ సెంటర్లలో ప్రీస్కూల్ ను బలోపేతం చేయాలని అంగన్వాడీలపై రాజకీయ వేదంపులు మానుకోవాలని ప్రభుత్వాధికారులతో పనిచేయించుకోవాలని వారు కోరారు.అంతేకాకుండా ప్రభుత్వను అందించిన సెల్ ఫోన్లు సక్రమంగా పనిచేయడం లేదని వాటి స్థానంలో కొత్తవి అందించాలని, అంగన్వాడీ సెంటర్లను ప్రైవేటీకరణ చేయడం రద్దు చేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.నిత్యవసర సరుకులు రేషన్ షాపులకు వెళ్లి అంగన్వాడి సెంటర్లకు చేర్చాలని, అంగన్వాడీల వయోపరిమితి పెంచి రిటైర్మెంట్ పొందిన తర్వాత పెన్షన్ విధానం పిఎఫ్,ఈఫ్ లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు గౌరవాధ్యక్షురాలు ప్రభావతి కార్యదర్శి ఓబులమ్మ నాగరాణి నాగేశ్వరమ్మ రుక్మిణి మల్లేశ్వరి బీవీ రమణమ్మ శైలజ చిన్న రెడ్డమ్మ సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులకు లయన్స్ డిస్ట్రిక్ట్ లో వరించిన పదవులు



**అన్నమయ్య సూర్య వాస్తవం:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సభ్యులలో డిస్ట్రిక్ట్ గ్లోబల్ మెంబర్ షిప్ టీం కొ ఆర్డినేటర్ గా వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి.ఎస్.హరినాథ్ రెడ్డి ,,జోన్ చైర్మన్‌గా మాజీ అధ్యక్షుడు లయన్ షేక్ మహమ్మద్ గారిని డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ యం. గౌతమ్ గారు నియమించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తెలిపారు.అనంతరం లయన్ హరినాథ్ రెడ్డి ,లయన్ షేక్ మహమ్మద్ మాట్లాడుతూ మా కు 2024-2025 సంవత్సరమునకు ఇచ్చిన పదవులకు న్యాయం చేకూరుస్తామని డిస్ట్రిక్ లో ఉన్న అన్ని క్లబ్ వాళ్ళతో పరస్పర సంబంధాలు పెట్టుకుని వాళ్ళతో కలిసి ప్రజలకు ఉపయోగ పడే సేవా కార్యక్రమాలు ముమ్మరంగా చేసి ఇంటర్నేషనల్ లో డిస్ట్రిక్ 316కు మంచి గుర్తింపు తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తామని అలాగే మమ్మల్ని నమ్మి మాకు ఈ పదవులు ఇచ్చిన డిస్ట్రిక్ట్ గవర్నర్ పీ ఏం జె ఎఫ్ లయన్ యం.గౌతమ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**లక్కిరెడ్డిపల్లె సూర్య వాస్తవం:**ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలని దేవలంపల్లె డాక్టర్ నజియా మెహతాజ్ పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నీతి అభియోగ్ కార్యక్రమంలో సంపూర్ణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 40 సూచికలలో భాగంగా ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమంలో బుధవారం దేవళంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసి 30 సంవత్సరాలు పైబడిన వారి రక్త నమూనాలను సేకరించి షుగర్,బీపీ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ నజియా మెహతాజ్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. డయాబెటిస్ ఉన్నవారు ఆరోగ్య సూత్రాలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వర్షాకాలంలో చుట్టూ పరిసరాల్లో శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మలేరియా డెంగు వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుదర్శన్, ఎల్.టీ.షకీలా,క్యాంపు అధికారి వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లాభాల స్వీకరణకు దిగిన మదుపరులు..

## భారీ నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..!

దేశీయ బెంచ్ మార్క్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. దాంతో వరుస సెషన్లలో వచ్చిన లాభాలు ఆవిరయ్యాయి. ఇటీవల వరుస సెషన్లలో మార్కెట్లు సరికొత్త గరిష్ఠాలను నమోదు చేస్తూ వచ్చిన మార్కెట్లకు నష్టాలతో బ్రేక్ పడినట్లయ్యింది.అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల పవనాలతో పాటు సూచీలు ఆల్‌టైమ్ హైకి చేరుకోవడంతో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు ఒక్కసారిగా కుదేలయ్యాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,481.36 వద్ద లాభాల్లో మొదలైంది. ఈ క్రమంలో సెన్సెక్స్ మరోసారి 80,481.36 పాయింట్ల మార్క్‌ను చేరుకొని మరోసారి జీవితకాల గరిష్ఠానికి చేరింది. ఆ తర్వాత కొద్దిసేపటికి సెన్సెక్స్ పతనం ప్రారంభమైంది. ఒక దశలో 900 పాయింట్ల వరకు తగ్గింది. ఇంట్రాడేలో 80,481.36 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 79,435.76 పాయింట్లకు తగ్గింది. చివరకు స్వల్పంగా కోలుకొని.. 426.87 పాయింట్ల నష్టంతో 79,924.77 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ సైతం కిత్రం సెషన్‌తో పోలిస్తే 24,459.85 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత అదే జోరును కొనసాగిస్తూ 24,461.05 పాయింట్ల ఆల్‌టైమ్ హైని చేరుకున్నది. అనంతరం కొద్దిసేపటికే నిఫ్టీ నష్టాల్లోకి జారుకున్నది. ఒక దశలో 300 పాయింట్ల వరకు తగ్గింది. చివరిగా స్వల్పంగా కోలుకుంది. ఇంట్రాడేలో 24,461.05 పాయింట్లకు పెరిగిన నిఫ్టీ.. 24,141.80 అత్యల్పానికి చేరింది.చివరకు 108.75 పాయింట్ల నష్టంతో 24,324.45 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,116 షేర్లు పెరగ్గా.. 2311 షేర్లు పతనమయ్యాయి. మరో 59 షేర్లు మాత్రం మారలేదు.

నిఫ్టీలో ఎంఅండ్ఎం, టాటా స్టీల్, టీసీఎస్, హిందాల్కో ఇండస్ట్రీస్, హీరో మోటోకార్ప్ అత్యధికంగా నష్టపోయాయి. ఇక ఏషియన్ పెయింట్స్, సెక్టార్లలో ఆటో, బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్, ఐటీ, టెలికాం, మీడియా, మెటల్ రంగాల షేర్లు 0.4 నుంచి 2శాతం వరకు పతనమయ్యాయి. ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్ సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం క్షీణించగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం పతనమైంది.

# నష్టాల్లో సూచీలు.

## 24,350 దిగువకు నిఫ్టీ



వరుస లాభాలతో దూసుకెళుతున్న దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలకు బ్రేక్ పడింది. ఏ రోజుకారోజు సరికొత్త గరిష్ఠాల నెలకొల్పుతున్న సూచీలకు గట్టి షాక్ తగిలింది.బుధవారం ఉదయం కూడా ఎప్పటిలానే రికార్డు స్థాయిల వద్ద ఆరంభమైన సూచీలు.. ఒక్కసారిగా యూటర్న్ తీసుకున్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 900 పాయింట్లు మేర నష్టపోయింది. నిఫ్టీ కూడా దాదాపు 300 పాయింట్లు నష్టాన్ని చవిచూసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, గరిష్ఠాల వద్ద మదుపర్ల లాభాల స్వీకరణకు దిగడం ఇందుక్కారణం. ముఖ్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటీ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీల పతనాన్ని శాసించాయి.సెన్సెక్స్ ఉదయం 80,481.36 రికార్డు గరిష్ఠాల వద్ద లాభాల్లో ప్రారంభమైంది.

# లక్షలాది అకౌంట్లు.. ఆర్బీఐ ఆశ్చర్యం!!




మోసపూరిత లావాదేవీలు, ఎవర్‌గ్రీనింగ్ రుణాల కోసం ఉపయోగించే బ్యాంకు ఖాతాలు ఇటీవల అధికమయ్యాయి. కొన్ని బ్యాంకులు ఇలాంటి లక్షలాది అకౌంట్లను కలిగి ఉండటంపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆశ్చర్యం వ్యక్తం చేసింది.బిజినెస్ స్టాండర్డ్ కథనం ప్రకారం.. "గత రెండు సంవత్సరాల్లో మరింత దృష్టి కేంద్రీకరించిన అంశం.. అంతర్గత ఖాతాల నియంత్రణ, నిర్వహణ. కొన్ని బ్యాంకులకు సరైన కారణం లేకుండా లక్షలాది ఖాతాలు కలిగి ఉన్నాయని మేము గుర్తించాం" అని మంగళవారం బ్యాంకుల చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్లు, ఆడిటర్లతో జరిగిన సమావేశంలో ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ స్వామినాథన్.జె పేర్కొన్నారు. ఈ ఖాతాల్లో కొన్ని మోసపూరిత లావాదేవీలు , రుణాల ఎవర్ గ్రీన్ కోసం వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతర్గత ఖాతాలతో దుర్వినియోగానికి అవకాశం ఉన్నందున వాటిని హేతుబద్ధీకరించాలని, వీలైనంత తగ్గించాలని సీఎఫ్‌లకు స్వామినాథన్ సూచించారు. గత వారం బ్యాంక్ చీఫ్‌లతో జరిగిన సమావేశంలోనూ ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇదే అంశాన్ని లేవనెత్తారు. మ్యూల్ ఖాతాలను (చట్టవిరుద్ధమైన ఖాతాలు), డిజిటల్ మోసాలను అరికట్టాలని కోరారు.




# జొమాటో బంపర్ ఆఫర్..

**6 నెలలు వచ్చే రూ.1700 గోల్డ్ మెంబర్ ఆఫర్.. రూ.30కే!**

జొమాటోలో ఫుడ్ ఆర్డర్ పెట్టుకునే వాళ్ళు చాలా మంది ఉంటారు. అయితే ఫుడ్ డెలివరీ మీద ప్రతిసారీ ఛార్జీలు ఉంటాయి. ఈ ఫుడ్ డెలివరీ ఛార్జీల భారం ఉండకూడదంటే గోల్డ్ మెంబర్ షిప్ అని ఒకటి ఉంటుంది.ఆ మెంబర్ షిప్ ని కొనుగోలు చేస్తే అసలు డెలివరీ ఛార్జీలు ఉండవు. అయితే ఈ గోల్డ్ మెంబర్ షిప్ ని కొనాలంటే ప్రతి నెలా 279 రూపాయలు చెల్లించాలి. ఆరు నెలల పాటు ఈ ఈ బెనిఫిట్స్ పొందాలంటే దాదాపు 1700 రూపాయలు చెల్లించాలి. అయితే ఈ గోల్డ్ మెంబర్ షిప్ ని ఇప్పుడు కేవలం 30 రూపాయలకే సొంతం చేసుకోవచ్చు. అవును 30 రూపాయలకే ఆరు నెలల పాటు ఎలాంటి డెలివరీ ఛార్జీలు లేకుండా ఫుడ్ ని పొందవచ్చు. జొమాటో 16వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది. ఈ సందర్భంగా ఫుడ్ లవర్స్ కోసం జొమాటో భారీ బంపర్ ఆఫర్ ని ప్రకటించింది. జొమాటో అంతకు ముందే గోల్డ్ మెంబర్ షిప్ ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు కొత్త కస్టమర్ల కోసం జొమాటో గోల్డ్ మెంబర్ షిప్ లో రాయితీ కల్పిస్తూ తక్కువ ధరకే అందుబాటులోకి తీసుకొచ్చింది. జొమాటో 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ ఫుడ్ లవర్స్ కోసం గోల్డ్ మెంబర్ షిప్ ని తీసుకొచ్చింది. ఈ గోల్డ్ మెంబర్ షిప్ లో భాగంగా కస్టమర్లు 6 నెలల పాటు ఫుడ్ ఆర్డర్ చేస్తే ఉచితంగా డోర్ డెలివరీ పొందవచ్చు. ఈ మెంబర్ షిప్ ధర రూ. కేవలం 30 రూపాయలకే సొంతం చేసుకోవచ్చు.

అయితే ఈ ఆఫర్ కేవలం ఇప్పటి వరకూ గోల్డ్ మెంబర్ షిప్ లేని వారికి మాత్రమే. ఆల్రెడీ గోల్డ్ మెంబర్ షిప్ ఉన్నవారికి ఈ ఆఫర్ వర్తించదు. ఈరోజుతో ఈ ఆఫర్ ఎండ్ అయిపోతుంది. ఈరోజే గోల్డ్ మెంబర్ షిప్ తీసుకుంటే 3o3 మొత్తం 6 నెలల పాటు 30 రూపాయలకే ఫ్రీ డెలివరీ ఆఫర్ ని పొందవచ్చు. ఈ గోల్డ్ మెంబర్ షిప్ ని యాక్టివేట్ చేసుకుంటే ఇండియాలోని అన్ని రెస్టారెంట్స్ నుంచి ఫ్రీగా డెలివరీ చేస్తారు. మీరున్న ఏరియాకి 7 కి.మీ. పరిధిలో ఆ రెస్టారెంట్ ఉంటే.. మీ ఆర్డర్ 199 రూపాయల కంటే ఎక్కువ ఉంటే ఎలాంటి డెలివరీ ఛార్జీలు ఉండవు. దీంతో పాటు 20 వేలకు పైగా రెస్టారెంట్స్ మీద 30 శాతం వరకూ అదనంగా డిస్కౌంట్ పొందవచ్చు. గోల్డ్ మెంబర్ షిప్ ఎలా తీసుకోవాలి?: జొమాటో యాప్ లోకి వెళ్ళాలి.

పైన కుడి వైపున ప్రొఫైల్ ఐకాన్ మీద ట్యాప్ చేయాలి.

'జాయిన్ గోల్డ్ నవ్' మీద క్లిక్ చేసి కొనుక్కోవాలి.

# ఫైనల్లో అర్జెంటీనా..

## సెమీస్‌లో కెనడాపై విజయం

కోపా అమెరికా కప్ 2024లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా ఫైనల్లోకి ప్రవేశించింది. ఇవాళ (జులై 10) జరిగిన తొలి సెమీఫైనల్లో ఆ జట్టు.. కెనడాపై 2-0 గోల్స్ తేడాతో విజయం సాధించింది.తొలి అర్ధ భాగం 23వ నిమిషంలో అల్వారెజ్.. రెండో అర్ధ భాగం 51వ నిమిషంలో మెస్సీ గోల్స్ సాధించారు.రేపు జరుగబోయే రెండో సెమీఫైనల్లో ఉరుగ్వే, కొలంబియా తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు జులై 15న జరిగే ఫైనల్లో అర్జెంటీనాతో అమీతుమీ తేల్చుకుంటుంది.





# భారత క్రికెట్‌లో వెలుగులు నింపారు..

భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ 75వ బర్త్‌డే. టెస్టు క్రికెట్‌లో అద్భుతాలు సృష్టించిన గావస్కర్‌కు ప్రముఖ క్రికెటర్లు, అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు.సుదీర్ఘ ఫార్మాట్‌లో 10వేల మార్క్‌ను తాకిన తొలి బ్యాటర్‌గా రికార్డు నమోదు చేశాడు. బీభత్సమైన విండీస్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదురొడ్డి నిలిచిన గావస్కర్ బ్యాటింగ్ నైపుణ్యం తరతరాల క్రికెటర్లకు విలువైన పాఠాలుగా మాజీలు అభివర్ణించారు.

'హ్యాపీ బర్త్‌డే సునీల్ గావస్కర్‌జీ. మీ బ్యాటింగ్ నైపుణ్యం అద్భుతం. దూకుడుగా ఆడినా.. డిఫెన్సివ్‌తో ప్రత్యర్థి బౌలింగ్‌ను సులువుగా ఆడేస్తారు. మున్ముందు మరింత మంచి జరగాలని కోరుకుంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు" - జై షా, బీసీసీఐ కార్యదర్శి"నా బ్యాటింగ్ హీరోకి ప్రత్యేక శుభాకాంక్షలు. మిస్టర్ సునీల్ గావస్కర్ మీరు 75 దాటేశారు. ఇలాగే మరింతకాలం ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నా. క్రీజ్‌లో ఎక్కువ సమయం గడపాలనే వారికి మీరే స్ఫూర్తి. ఇప్పటికీ కుర్రాడిగానే ఉన్నారు " - సచిన్ తెందూల్కర్

"ఆల్‌టైమ్ గ్రేట్ క్రికెటర్. ఐకానిక్ కామెంటేటర్. యువ క్రికెటర్లకు స్ఫూర్తి. క్రీజ్‌లో ఉంటే ఎలాంటి బెరుకు లేకుండా ఆడే నైజం. నిర్భయంగా బ్యాటింగ్ ఆడేయడం, క్రికెట్‌లో తనదైన మార్క్‌ను చూపించిన మా సునీల్ గావస్కర్‌కు బర్త్‌డే విషెస్. మెంటార్‌గా అతడి నుంచి విలువైన సమాచారం పొందుతూనే ఉన్నాం" - హర్భజన్ సింగ్

"లిటిల్ మాస్టర్ 75వ వసంతంలోకి అడుగు పెట్టారు. భారత బ్యాటింగ్‌లో విప్లవాత్మక మార్పులకు కారణం మీరు.

# సెమీస్‌లో ఫ్రాన్స్ ఓటమి..

## ఫైనల్లో స్పెయిన్



యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీలో స్పెయిన్ ఫైనల్లోకి ప్రవేశించింది. ఇవాళ (జులై 10) జరిగిన తొలి సెమీఫైనల్లో స్పెయిన్.. ఫ్రాన్స్‌పై 2-1 గోల్స్ తేడాతో విజయం సాధించింది.

ఈ మ్యాచ్‌లో తొలి అర్ధ భాగంలోనే మూడు గోల్స్ నమోదయ్యాయి. 8వ నిమిషంలో రాండల్ కోలో ముఆని గోల్ సాధించి ఫ్రాన్స్‌కు ఆధిక్యాన్ని అందించాడు.

అనంతరం స్పెయిన్ ఆటగాళ్లు 21వ నిమిషంలో లామిన్ యమాల్, 25వ నిమిషంలో డానీ ఓల్మో గోల్స్ సాధించారు. రెండో అర్ధ భాగంలో ఫ్రాన్స్ ఎంత ప్రయత్నించినా.. స్పెయిన్ ఆధిక్యతను తగ్గించలేక పోయింది. ఫలితంగా ఓటమిపాలైంది. లామిన్ యమాల్ యూరో కప్ చరిత్రలోనే అత్యంత పిన్నవయస్కుడైన గోల్ స్కోరర్‌గా రికార్డుల్లోకెక్కాడు.

ఇదిలా ఉంటే, నెదర్లాండ్స్-ఇంగ్లండ్ మధ్య రెండో సెమీఫైనల్ రేపు (జులై 11) జరుగనుంది. ఈ మ్యాచ్‌లో విజేత జులై 15న జరిగే ఫైనల్లో స్పెయిన్‌తో అమీతుమీ తేల్చుకుంటుంది.

# మైనర్లకు వాహనాలు ఇవ్వడం సరికాదు




ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): మైనర్లకు వాహనాలు ఇవ్వడం సరికాదని ట్రాఫిక్ సీఐ యుగంధర్ తెలిపారు. బుధవారం కడప ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐ యుగంధర్, స్టేషన్ సిబ్బంది ప్రొద్దుటూరు పట్టణంలో మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ తల్లిదండ్రులను పిలిపించి మైనర్లకు బైక్లు ఇవ్వవద్దని సూచించారు. మైనర్లకు డ్రైవింగ్ ఇచ్చిన నేపథ్యంలో ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు ముద్దాయిలు అవుతారని హెచ్చరించారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని వివరించారు. కావున తల్లిదండ్రులు గమనించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్‌ను సన్మానించినమైదుకూరు మున్సిపల్ చైర్మన్

**మైదుకూరు సూర్య వాస్తవం:** మైదుకూరు మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మైదుకూరుఎమ్మెల్యే సుధాకర్ యాదవ్‌ని మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర పూలమాల వేసి దృశ్యాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందినటువంటి సుధాకర్ యాదవ్‌కి శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే పార్టీలకతీతంగా మైదుకూరు మున్సిపాలిటీ అభివృద్ధి కొరకుఒకరికొకరు సహకరించుకోవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు మరియు మున్సిపాలిటీ సిబ్బంది. సుబ్బారావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, ముడియం ప్రసాదు, పాశం మారుతి, రాకెట్ రఫీ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

40



